రైతుల ఆశల

# చెక్ డ్యామ్‌కు చెక్ పడిందా?



నిర్మాణం పనుల్లో జాప్యం చెక్ డ్యామ్ పూర్తి అయ్యేనా?

నాణ్యతతో నిర్మించాలని రైతుల ఆందోళన

2లో

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 12, ఏప్రిల్ 2026 16 పేజీలు



## సామాజిక అసమానతనలు తొలగించడమే

# పూలే ఆశయం..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సామాజిక అసమనతలు తొలగించడమే జ్యోతిరావు పూలే ఆశయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుశనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతి బాపూలే 200వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి : సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్..

2లో

# సిరిసిల్ల మగ్గంపై బంగారు అద్భుతం..

- కేవలం 2 గ్రాముల గోల్డ్‌తో వెండి వెన్నెల చీర!
- చేనేత కళారత్న నల్ల విజయ్ అపూర్వ సృష్టి
- చీరను ఆవిష్కరించిన కేటీఆర్



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త సిరిసిల్ల నేతన్న నైపుణ్యం మరోసారి విశ్వరూపం చూపింది. అగ్గిపెట్టెలో పట్టే చీర, ఉంగరంలో దూరే వస్త్రంతో ప్రపంచాన్ని అబ్బురపరిచిన ఈ గడ్డపై, తాజాగా మరో అద్భుత కళా ఖండం ఆవిష్కృతమైంది. ప్రముఖ చేనేత కళాకారుడు, చేనేత కళారత్న అవార్డు గ్రహీత నల్ల విజయ్, కేవలం 2 గ్రాముల బంగారం, 2 గ్రాముల వెండిని ఉపయోగించి అత్యంత ఆకర్షణీయమైన బంగారు పూల చీరను నేసి అందరినీ మంత్రముగ్ధులను చేశారు.





# సామాజిక అసమానతలను తొలగించడమే పూలే ఆశయం..

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సామాజిక అసమాన తలు తొలగించడమే జ్యోతిరావు పూలే ఆశయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుశనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహనీయుల జయంతుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేదలు, దళితులు, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, సామాజిక న్యాయం రంగాల్లో పూలే ఆశయాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లా విద్యా రంగంలో మరియు మహిళాభివృద్ధి కొరకు అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. జిల్లాకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రెసిడెన్సియల్ పాఠశాల అడ్మిషన్స్ కొరకు ఎంతమంది అప్లికేషన్ చేసుకున్నా అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి ఒక్కరూ మహాత్మా పూలే ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు.

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ

మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. విద్యా విస్తరణ, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకమని అన్నారు. ప్రస్తుత తరంలో యువత పూలే ఆశయాలను అవలంబించి సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అదే దిశగా కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో మహాత్మ జ్యోతి రావు పూలే మరియు సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు కృషి చేశామని తెలిపారు. జ్యోతి రావు పూలే మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యాతోనే వికాసం అనే నానుడితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జగిత్యాల పట్టణానికి కాలేజీ, పాఠశాలల బిల్డింగ్ ల నిర్మాణాలకు తోడ్పడుతున్నందుకు మరియు జగిత్యాలను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

### కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల సాధికారత కోసం చేసిన కృషి అపారమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన దారి నేటికీ ప్రాసంగికమైందని పేర్కొన్నారు. నేడు అమలు చేస్తున్న 33 మహిళా రిజర్వేషన్లు తీసుకురావడానికి అప్పటి సంస్కరణలే కారణమని అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూలే గారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, సామాజిక న్యాయం రంగాల్లో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వారి కృషిని, స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అంతకంటే ముందు జగిత్యాల జిల్లా ఖిలకళాజాతఖి కళాకారుల బృందం మహనీయులను స్మరిస్తూ పాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి జి. సునీత, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏ.వో కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఆశల

# చెక్ డ్యామ్‌కు చెక్ పడిందా?

### నిర్మాణం పనుల్లో జాప్యం

### చెక్ డ్యామ్ పూర్తి అయ్యేనా?

### నాణ్యతతో నిర్మించాలని రైతుల ఆరోళన

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త :** వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం మరియు లింగంపల్లి గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న చెక్ డ్యామ్‌పై రైతుల ఆశలు నిలిచాయి. నీటి సమస్య తగ్గుతుందనే నమ్మకంతో పనులు ప్రారంభమైనప్పటికీ, రోజులు గడుస్తున్నకొద్దీ ఆనందం ఆందోళనగా మారింది. మొదటిసారి నిర్మించిన చెక్ డ్యామ్ భారీ నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక కొట్టుకుపోవడంతో అప్పుడే నాణ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి. అదే ప్రదేశంలో మళ్లీ పనులు ప్రారంభించినా, పాత తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకోకుండా పనులు సాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిర్మాణంలో ఉపయోగిస్తున్న రాళ్లు సరైన ప్రమాణాలవేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాక, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పాత నిర్మాణ రాళ్లను చెక్ డ్యామ్ పనులకు వినియోగిస్తున్నట్లు గ్రామంలో చర్చ జరుగుతోంది. ఇవి చారిత్రక ప్రాధాన్యం కలిగినవని, ఇలాంటి వినియోగం తగదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కాంట్రాక్టర్ తక్కువ ఖర్చుతో పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాణ్యతను పక్కన పెట్టుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనుల పర్యవేక్షణకు అధికారులు అరుదుగానే వస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. నిర్మాణ స్థలాన్ని అధికారులు తనిఖీ చేసి, ఉపయోగిస్తున్న మెటీరియల్‌పై పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్నప్పటికీ పనులు పూర్తికాకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. సమయానికి పనులు పూర్తికాకపోతే ఈ సీజన్‌లో నీటి నిల్వ అవకాశం కోల్పోతామని రైతులు అంటున్నారు. గ్రామ ప్రజల కోరిక ఒక్కటే ప్రమాణాలకు అనుగుణంగా, నాణ్యమైన చెక్ డ్యామ్ నిర్మాణం. ఎందుకంటే ఆ నిర్మాణంలో వారి పంటల భవిష్యత్తు నిక్షిప్తమై ఉంది.


## రామగుండం కార్పొరేషన్‌లో

# కోఆప్షన్ కుర్చీల కసరత్తు!

### మైనారిటీలకు రెండు స్థానాలు.. ఇతర వర్గాలకు ప్రాధాన్యం

### ఆశావాహుల్లో ఆందోళన.. 50 మందికి పైగా పోటీ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం నగరపాలక సంస్థలో కోఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఐదు కోఆప్షన్ స్థానాల భర్తీపై రాజకీయ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి. అందులో భాగంగా రెండు స్థానాలను మైనారిటీలకు కేటాయించనున్నట్లు సమాచారం. మిగతా స్థానాల్లో ఒకటి సిపిఐ, మరొకటి సిపిఎం పార్టీలకు, మరో ఒక స్థానాన్ని ట్రాన్స్ జెండర్ వర్గానికి ఇవ్వాలన్న ఆలోచన జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కోఆప్షన్ పదవుల కోసం సుమారు 50 మందికి పైగా ఆశావాహులు రంగంలోకి దిగడంతో పోటీ తీవ్రరూపం దాల్చింది. ప్రతి ఒక్కరూ తమకు అవకాశం దక్కుతుందనే ఆశతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. స్థానిక నేతలు, కార్పొరేటర్లు, కీలక నాయకుల చుట్టూ తిరుగుతూ తమ పేర్లను ప్రతిపాదించేందుకు కృషి చేస్తున్నారు. మైనారిటీలకు రెండు స్థానాలు ఇవ్వాలన్న నిర్ణయం సామాజిక సమతుల్యత దృష్ట్యా తీసుకున్నదిగా భావిస్తున్నారు. నగరంలో మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యం పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో ఎడమపక్ష పార్టీలకు ప్రాధాన్యం ఇవ్వడం రాజకీయ సమీకరణాల్లో భాగమని విశ్లేషకులు అంటున్నారు. ట్రాన్స్ జెండర్ వర్గానికి ఒక కోఆప్షన్ స్థానం కేటాయించాలన్న ప్రతిపాదన మాత్రం ప్రత్యేక చర్చకు దారి తీసింది. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ప్రభుత్వ విధానానికి ఇది నిదర్శనమని కొందరు అభినందిస్తుండగా, మరికొందరు మాత్రం రాజకీయ సమీకరణాల కోణంలోనే చూస్తున్నారు. ఇక ఆశావాహుల పరిస్థితి మాత్రం చిక్కుముడిగా మారింది. పదవులు ఐదు మాత్రమే ఉండగా పోటీదారులు 50 మందికి పైగా ఉండటంతో ఎవరికి అవకాశం దక్కుతుందో అన్న అనిశ్చితి నెలకొంది. "ఇప్పటికింతేనా?" అన్న ప్రశ్నతో చాలా మంది తలలు పట్టుకుంటున్నారు. నెలలుగా కష్టపడి, నాయకులను సంప్రదించి ఆశలు పెట్టుకున్నవారిలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. కొంతమంది ఆశావాహులు తమకు పదవి రాకపోతే పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేసే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. దీంతో పార్టీ నేతలు సమతుల్య నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసంతృప్తి చెలరేగకుండా అందరికీ న్యాయం చేసేలా జాబితా సిద్ధం చేయడం పెద్ద సవాలుగా మారింది. ఇక కోఆప్షన్ సభ్యుల జాబితా ఎప్పుడైనా ఖరారు అయ్యే అవకాశముందని సమాచారం. తుది జాబితాపై ఇంకా చర్చలు కొనసాగుతున్నప్పటికీ, పైగా పేర్కొన్న ఫార్ములానే అమలులోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా రామగుండం కార్పొరేషన్‌లో కోఆప్షన్ కుర్చీల కోసం జరుగుతున్న పోటీ రాజకీయ వేడి పెంచుతోంది. ఐదు స్థానాల కోసం జరుగుతున్న ఈ పోటీ చివరకు ఎవరికి అదృష్టం చేకూరుస్తుందో చూడాల్సి ఉంది. ఆశావాహుల ఆతృత, నాయకుల లెక్కలు, వర్గాల సమతుల్యత కలిసిన ఈ సమీకరణం ఆసక్తికరంగా మారింది.



# సిరిసిల్ల మగ్గంపై బంగారు అద్భుతం....

## కేవలం 2 గ్రాముల గోల్డ్‌తో వెండి వెన్నెల చీర!

### చేనేత కళారత్న నల్ల విజయ్ అపూర్వ సృష్టి

### చీరను ఆవిష్కరించిన కేటీఆర్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** సిరిసిల్ల నేతన్న నైపుణ్యం మరోసారి విశ్వరూపం చూపింది. అగ్గిపెట్టెలో పట్టే చీర, ఉంగరంలో దూరే వస్త్రంతో ప్రపంచాన్ని అబ్బురపరిచిన ఈ గడ్డపై, తాజాగా మరో అద్భుత కళా ఖండం ఆవిష్కృతమైంది. ప్రముఖ చేనేత కళాకారుడు, చేనేత కళారత్న అవార్డు గ్రహీత నల్ల విజయ్, కేవలం 2 గ్రాముల బంగారం, 2 గ్రాముల వెండిని ఉపయోగించి అత్యంత ఆకర్షణీయమైన ఖిబంగారు పూల చీరఖిను నేసి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. 25 రోజుల తపస్సు.. 85 వేల ఖర్చు హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త చెన్నారావు కోరిక మేరకు విజయ్ ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా కిలోల కొద్దీ బంగారం వాడితేనే భారీ డిజైన్లు వస్తాయి, కానీ విజయ్ తన మేధస్సుతో కేవలం 2 గ్రాముల బంగారాన్ని, రెండు గ్రాముల వెండి ని అత్యంత సన్నని తీగలుగా మార్చి, 5.5 మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పు కలిగిన చీరను రూపొందించారు. సుమారు 25 రోజుల పాటు అహర్నిశలు శ్రమించి, 85 వేల వ్యయంతో ఈ కళాఖండాన్ని తీర్చిదిద్దారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ఈ చీరను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీరను పరిశీలించిన కేటీఆర్.. విజయ్ సృజనాత్మకతను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం అంతర్జాతీయ స్థాయికి చేరడం గర్వకారణమని ఆయన కొనియాడారు.



# మినీ ట్యాంక్ బండ్‌కు కృషిచేసిన ప్రభుత్వ విప్‌కు పాలాభిషేకం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి మరో కీలక ముందడుగుగా ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.8.77 కోట్ల నిధులు మంజూరు చేయడంతో పట్టణంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ అభివృద్ధి పనులకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున కూడిన కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఊర చెరువు అభివృద్ధి పనులకు ఇప్పుడు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తయితే సుల్తానాబాద్ పట్టణానికి కొత్త శోభ చేకూరుతుందని, పర్యాటక ఆకర్షణగా మారే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో విహారానికి అనువైన ప్రదేశం ఏర్పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు



కూడా ఇది దోహదపడుతుందని తెలిపారు. అలాగే స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పట్టణ ఆర్థికాభివృద్ధికి ఇది దోహదపడుతుందని చెప్పారు. ప్రభుత్వ విప్ విజయరమణారావు ప్రత్యేక శ్రద్ధతో ఈ నిధులు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు, ఉట్ల వరప్రదీప్, ఈర్ల స్వరూప శేఖర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, అబ్బాయ గౌడ్, అమర్సెట్టి రాజలింగం, తిరుపతి, రఫిక్, పల్లా సురేష్, మోబిన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఏటీఎం మెషిన్‌నే ఎత్తుకెళ్లిన దుండగులు

పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే సాహసం

జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన..

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11, ప్రభాత వార్త





ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దుండగులు బరితెగించారు. చిల్లర దొంగతనాలకు స్వస్తి పలికి ఏకంగా నగదుతో ఉన్న ఏటీఎం మెషిన్‌నే పెకిలించుకుని తీసుకెళ్లిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను లక్ష్యంగా చేసుకుని ఈ భారీ దోపిడీకి పాల్పడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు ఏటీఎం కేంద్రంలోకి చొరబడ్డారు. గ్యాస్ కట్టర్లతో మెషిన్‌ను కట్ చేసే ప్రయత్నం చేయకుండా, ఏకంగా మెషిన్‌ను పెకిలించి ముందుగా సిద్ధం చేసుకున్న వాహనంలో ఎక్కించుకుని పరారయ్యారు. శనివారం ఉదయం ఏటీఎం షట్టర్ తెరిచి ఉండటం, లోపల మెషిన్ లేకపోవడాన్ని గమనించిన స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మెషిన్‌లో భారీ మొత్తంలోనే నగదు ఉన్నట్లు సమాచారం ఘటనపై సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సంఘటనా స్థలానికి చేరుకుని స్వయంగా పరిశీలించారు. ఏటీఎం కేంద్రంలో భద్రతా లోపాలపై అధికారులను ఆరా తీశారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ మరియు ఫింగర్ ప్రింట్ నిపుణులు ఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించారు. నిందితులను పట్టుకునేందుకు ఎస్పీ ప్రత్యేకంగా 5 బృందాలను రంగంలోకి దించారు. దుండగులు వాడిన వాహనం, వారు వచ్చిన మార్గాన్ని గుర్తించేందుకు పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పక్కా ప్లాన్‌తోనే ఈ దొంగతనం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఇంతటి సాహసోపేతమైన చోరీ జరగడంపై స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అక్కపల్లి గ్రామ శివారులో ఏటిఎమ్ మిషన్**

**ఆచూకీ లభ్యం**

**-దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి జరిగిన ఏటీఎం చోరీ ఉదంతం కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు ఎస్ బి ఐ ఏటీఎం మిషన్‌ను పెకలించి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే, నిందితులు మిషన్‌లోని నగదుతో కూడిన లాకర్‌ను మాయం చేసి, మిగిలిన మిషన్ బాడీని అక్కపెల్లి గ్రామ శివార్లలోని బుగ్గరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రహదారి పక్కన పడేసి వెళ్లారు. స్థానికులు గమనించి సమాచారం అందించడంతో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, సీఐ వెంకటేష్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.

## కుల బహిష్కరణపై కేసు నమోదు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

ఆధునిక యుగంలోనూ కుల బహిష్కరణ రక్కసి కోరలు చాస్తూనే ఉంది. తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన బాలసాని రమేష్ గౌడ్ కుటుంబాన్ని గౌడ సంఘం పెద్దమనుషులు బహిష్కరించడంతో కేసు నమోదైనట్లు ఎస్సై ఉపేందర్ చారి తెలిపారు. గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ కు గ్రామ శివారులో 01 ఎకరం 39 గంటల వ్యవసాయ భూమి కలదు. ఆ భూమిలో నుండి గౌడ సంఘానికి 06 గుంటల స్థలం ఇవ్వమని గౌడ సంఘం నాయకులు అడిగితే ఇవ్వనందుకు గౌడ సంఘం కుల పెద్దమనుషులు రమేషు కుటుంబంపై కక్షగట్టి కుల బహిష్కరణ చేసి వారితో ఎవరు మాట్లాడిన, శుభకార్యాలకు పిలిచిన 50 వేల రూపాయల జరిమానా విధిస్తామని తీర్మానం చేయడంతో రెండు సంవత్సరాల నుంచి కుల బహిష్కరణతో ఇబ్బందులకు గురవుతున్నామని బాలసాని రమేష్ గౌడ్ పోలీస్ స్టేషన్ లో గౌడ సంఘం పెద్దమనుషులపై ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై గౌడ సంఘం కుల పెద్దమనుషులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కుల బహిష్కరణపై కేసు నమోదు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

ఆధునిక యుగంలోనూ కుల బహిష్కరణ రక్కసి కోరలు చాస్తూనే ఉంది. తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన బాలసాని రమేష్ గౌడ్ కుటుంబాన్ని గౌడ సంఘం పెద్దమనుషులు బహిష్కరించడంతో కేసు నమోదైనట్లు ఎస్సై ఉపేందర్ చారి తెలిపారు. గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ కు గ్రామ శివారులో 01 ఎకరం 39 గంటల వ్యవసాయ భూమి కలదు. ఆ భూమిలో నుండి గౌడ సంఘానికి 06 గుంటల స్థలం ఇవ్వమని గౌడ సంఘం నాయకులు అడిగితే ఇవ్వనందుకు గౌడ సంఘం కుల పెద్దమనుషులు రమేషు కుటుంబంపై కక్షగట్టి కుల బహిష్కరణ చేసి వారితో ఎవరు మాట్లాడిన, శుభకార్యాలకు పిలిచిన 50 వేల రూపాయల జరిమానా విధిస్తామని తీర్మానం చేయడంతో రెండు సంవత్సరాల నుంచి కుల బహిష్కరణతో ఇబ్బందులకు గురవుతున్నామని బాలసాని రమేష్ గౌడ్ పోలీస్ స్టేషన్ లో గౌడ సంఘం పెద్దమనుషులపై ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై గౌడ సంఘం కుల పెద్దమనుషులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చింత చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామానికి చెందిన చౌదరి ఎల్లయ్య అనే వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన చౌదరి ఎల్లయ్య శనివారం ఉదయం చింతచెట్టు ఎక్కి చింతకాయ కొడుతుండగా ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఎల్లయ్య మృతి చెందాడు. ఎల్లయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## దొంగతనం కేసులో పాత నేరస్తుడు అరెస్ట్

ఎస్ఐ దీకొండ రమేష్



**ఓదెల-ప్రభాతవార్త:** శానగొండ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ వారి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఒక వ్యక్తి మోటర్ సైకిల్ పై రాగా అతనిని ఆపి వాహన పేపర్ లు అడగగా అట్టి వ్యక్తి సరైన సమాధానం చెప్పకపోవడం తో అనుమానం వచ్చి వెంటనే అతని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు గుంటి శ్రావణ్ అని తెలిపగా వెంటనే పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా గతంలో చేసిన దొంగతనాల నేరాలను ఒప్పుకోవడం జరిగిందని నిందితుడు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జీలకుంట ఎల్లమ్మతల్లి గుడిలో జరిగి దొంగతనం, గుండ్లపల్లి, బయమ్మపల్లి, పోత్కపల్లి గ్రామాలలో రాత్రిపూట ఇండ్లలో, దేవాలయాల్లో అలాగే ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేసినాడు. నిందితుడు కాచిగూడ, కుషాయిగూడ, దండేపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిల్లో ఇదే తరహాలో దొంగతనాలకు పాల్పడినాడు. రికవరీ చేసిన సొమ్ములను సీజ్ చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని శనివారం రిమాండ్‌కు తరలించారు. నేరస్థుడు గుంటి శ్రావణ్ తండ్రి సదయ్య 33 సంవత్సరాలు శానగోండ గ్రామస్తుడురికవరీ చేసిన సొమ్ము .01.5 గ్రామ్స్ గోల్డ్ (2గోల్డ్ నుప్టియల్స్ , 1 నోస్ రింగ్ ), 02.4 తులాల సిల్వర్ రింగ్స్, 03.10 తులాల సిల్వర్ ముక్కలు 04. మూడు మోటార్ సైకిల్స్ ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ రాబోయేది వేసవికాలం కాబట్టి సెలవుల నిమిత్తం ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన బంగారు ఆభరణాలను తమతో తీసుకువెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం చేయాలి. అలాగే, ఊర్లోకి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్‌నకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్న ఎస్సై దీకొండ రమేష్

ఓదెల , ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్, పెద్దపల్లి సబ్ డివిజన్, సుల్తానాబాద్ సర్కిల్ లో గల ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి ఆద్వర్యం లో, ఏసీపీ జి.కృష్ణ, సుల్తానాబాద్ సీఐ జి. సుబ్బారెడ్డి పర్యవేక్షణ లో శనివారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల గ్రామ శివారులో ఎస్సై దీకొండ రమేష్ వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా ఒక ద్విచక్ర వాహనం పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడగా మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకోని అదుపులోకి తీసుకొని విచారించగా వారు గంజాయి అమ్మడానికి వచ్చినట్టు తెలుపగా వారి వద్దన ఉన్న 220 గ్రాముల ఎండు గంజాయిని అలాగే ఒక ద్విచక్ర వాహనం, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని ఎ1. గాజానా వేణి రాజేష్ యాదవ్ తండ్రి సమ్మయ్య 31 గ్రామం పాపక్కపల్లి మండలం జమ్మికుంట ఎ2 అంబాల అరుణ్ తండ్రి చంద్రయ్య 26 గ్రామం ఇందుర్తి మండలం ఓదెల ఇద్దరి నిందితుల పై కేసు నమోదు చేసినట్లు అదేవిధంగా గంజాయి పండించిన తరలించిన అమ్మిన సేవించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ ది కొండ రమేష్ తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రామోజీపేట గ్రామానికి చెందిన భూతక్కారి ఆంజనేయులును అదే గ్రామానికి చెందిన వ్యక్తులు కులం పేరుతో దూషించారనే కారణముతో శనివారం ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ అశోక్ తెలిపారు. గ్రామానికి చెందిన పిల్లి భాగ్య, పిల్లి నర్సయ్య, మామిండ్ల ఐలయ్యలు ఆంజనేయులు ఇంటికి వెళ్లి ఈ 2వ తేదీన కులం పేరుతో తిట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

కోరుట్ల వార్త

# కోట బురుజుల స్థలాలను కొనుగోలు చేయవద్దు

**కోరుట్ల అఖిలపక్ష**

**ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్లలోని కోట బురుజుల స్థలాలు నకిలీ దస్తావేజులతో కొనుగోలు చేసినట్లు కొందరు రియల్టర్లు వాటిని ప్లాట్లుగా మార్చి అమ్ముకునేందుకు సిద్ధమయ్యారని ఈ విషయంలో కోరుట్ల, పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు అక్కడి స్థలాలను కొనుగోలు చేయవద్దని కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రజలను కోరారు. శనివారం కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ ఆవరణలో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాలను పురస్కరించుకొని పాల్గొన్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు జ్యోతి రావు పూలే



ఫోటో కు పూలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన ఈ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కోరుట్ల పట్టణంలోని చారిత్రక కోట బురుజుల పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములను అక్రమంగా ప్లాట్లుగా చూపిస్తూ విక్రయాలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూములు ప్రభుత్వానికి చెందినవని, వాటిని కొనుగోలు చేసే వారు భవిష్యత్తులో నష్టపోయే అవకాశం ఉందని నాయకులు తెలిపారు. చట్టపరమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున, ఎవరూ ఈ ప్రాంతాల్లో ఆస్తులు కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అక్రమ వ్యవహారాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, మోసపోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింతా భూమేశ్వర్, రాస భూమయ్య, సుతారి రాములు, భూపెల్లి నాగేశ్వరరావు, రాసకొండ పెద్ద దేవన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో వక్తలు మాట్లాడుతూ మహాత్మా పూలే వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహనీయుడని తెలిపారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల వారీగా రాజకీయ నాయకులు, యువత, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూలే 200వ జయంతి వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘాల నాయకులు కొత్తూరి స్వామి, ఎలగుర్తి రవి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల హక్కుల సాధనకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చదువుకు అవకాశాలు లేకపోయిన కాలంలోనే అందరికీ విద్య అందాలని భావించి సొంతంగా పాఠశాలలు స్థాపించి మహిళలకు విద్యాబోధన అందించిన మహోన్నత సంఘసంస్కర్తగా ఆయనను కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, రామకిష్టాపూర్ సర్పంచ్ నేరెళ్ల మహేష్, కోలపురం రమేష్, వార్డు సభ్యులు చిట్టిపాక రమేష్, పర్లపెల్లి అఖిల్, నాయకులు మహంకాళి గంగరాజం, ప్రభుదాస్ రామంచ లక్ష్మణ్, కొత్తూరు శంకర్, పెంట మల్లేశం, కొత్తూరు సతీష్, లింగంపల్లి శంకర్, కల్ల స్వామి, లింగంపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**కోనరావుపేట రూరల్ ప్రభాతవార్త:**



పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని సర్పంచ్ అంబటి చైతన్య అన్నారు. శనివారం కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం లో పోషణ పక్వాడు కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు చెసి రక్తహీనత లెకుండా చుసుకోవాలన్నారు. పిల్లల పెరుగుదల తనిఖీ చేయాలని, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట లావణ్య, హెల్త్ సూపర్ వైజర్ సువర్ణ ,ఏఎన్ఎం సరిత. ఆశా కార్యకర్త మరియా, వివో రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ పుట్ట రేణుక, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**సమతుల్య ఆహారంతో భవిష్యత్తులో సర్వరోగ నివారణ**

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

మహిళలు గర్భిణీలు కిశోర బాలికలు చిన్నారులకు పోషకాలు ఉన్న సమతుల్య ఆహారం అందిస్తేనే భవిష్యత్తులో రోగాలు దరి చేరవని ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ 14వ వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి తో కలసి అవగాహన కల్పించారు పోషణ పక్వడ కార్యక్రమంలో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ 14వ వార్డు భీమునిదుబ్బ అంగన్వాడి కేంద్రంలో పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ పై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు పోషకాహారం వల్ల కలిగే ఆరోగ్యం గురించి వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎంతో బరువు చూసి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకుని సప్లిమెంటరీ పోషకాహార నిపుణులు అవగాహన కిషోరా బాలికలకు రక్తహీనత పరీక్షలు జరుపి పోషకాహార ఆహారం అనుభవించడానికి పిల్లలు గర్భిణీలు బాలింతలు కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ స్థానిక వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి లకు భవిష్ కు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కే మణెమ్మ సూపర్వైజర్ ఏ భారతి, అంగన్వాడి టీచర్ ఆర్ రాజమణి, ఆర్పిటి లక్ష్మి, ఆశా జ్యోతి, ఆయమ్మ పి కవిత, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల డిపో లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను నిర్వహించారు. డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సంఘసంస్కర్త, రచయిత మరియు బహుజన విద్యావేత్త అని, స్త్రీ విద్య, కులరహిత సమాజం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలం కేంద్రంతో పాటు మండలంలోని కల్వకోట వల్లంపెల్లి కొండాపూర్, పోరుమల్ల, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో సామాజిక విప్లవకారుడు, మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్య కోసంతొలి బాలికల పాఠశాలను



స్థాపించిందని సమాజంలో అసమానతలు తొలగించడానికి కృషి చేశాడన్నారు. పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మకిలి దాసు, గుగ్గిళ్ల రమేష్ , తొగరి రాజమణి లక్ష్మీపతి, గుయ్య అంజన్న, హైమవతి సురేష్, సట్ట భూమేష్ సంజన శ్రీనివాస్, లింద్రాద్రి, ఉప సర్పంచ్ లు అనుమల్ల లక్ష్మి, అదే రవితేజ, తోపారపు అర్జున్, కార్యదర్శులు ఆదిరెడ్డి, గంగారెడ్డి, వార్డ్ సభ్యులు నవీన్, రాజేష్, కట్లకుంట బీసీసంఘ నాయకులు కొండాపూర్ లో సిపిఐ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబాపులే 200వ జయంతి వేడుకలకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కాన్నే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, డిసిసి చైర్మన్ ఆత్రం సుగుణలతో పాటు కలిసి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం మహిళల విద్యాభ్యాసం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశిష్ట సేవలు అందించారని, విద్య ద్వారా మహిళలు, నిమ్న కులాల వారికి సాధికారత కల్పించడానికి, కుల వివక్షను నిర్మూలించడానికి కృషి చేశారని తెలిపారు. సంఘసంస్కర్తగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా అనేక కార్యక్రమాలు చేపట్టారని, మహాత్మ జ్యోతిబాపూలే చూపిన బాట అనుసరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మహనీయుల ఆశయ సిద్ధాంతాలను ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లాప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్.ఎం.ఓ. భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో గంజాయి విక్రేత అరెస్ట్

**నిందితుడి వద్ద 270 గ్రాముల గంజాయి స్వాధీనం**

**పాత నేరస్థుడిపై రిమాండ్**

**హెచ్చరించిన టౌన్ ఇన్స్పెక్టర్**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల పట్టణంలో నిషేధిత గంజాయి విక్రయిస్తున్న అంతరాష్ట్ర నిందితుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, ఎలస్డీపిఓ డి. రఘు చందర్ సూచనలతో పట్టణ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఈ ముఠా గుట్టు రట్టయింది.వివరాలు ఇలా ఉన్నాయి మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి గంజాయి అమ్మేందుకు జగిత్యాల వస్తున్నాడన్న పక్కా సమాచారంతో,టౌన్ ఎస్ఐ ఎన్. సుధాకర్ తన సిబ్బందితో కలిసి గొల్లపల్లి రోడ్డులోని విద్యానగర్ బైపాస్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న మహారాష్ట్రలోని నాందేడ్,తేరా నగర్‌కు చెందిన గౌస్ ఖాన్ 32 అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు.నిందితుడి వద్ద తనిఖీ చేయగా 270 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైంది.నిందితుడిని స్టేషన్‌కు తరలించగా, టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టుబడిన గౌస్ ఖాన్‌పై గతంలో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండు,కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఒకటి చొప్పున మొత్తం నాలుగు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ మాట్లాడుతూ పట్టణంలో గంజాయి విక్రయించినా,యువతను వ్యసనాల వైపు ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎవరైనా గంజాయి విక్రయాలకు సంబంధించి సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# తెలంగాణ సాహిత్య శిఖరం డాక్టర్ మలయశ్రీ మృతి తీరని లోటు

**కళాశ్రీ అధినేత గుండేటి రాజు**



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**

శతాధిక గ్రంథకర్త, నటులు వేమన నాటక దర్శకులు, ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ మలయశ్రీ మృతి తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు. తెలంగాణ ఉద్యమం లో పాల్గొని రచనలు చేశారు.కరీంనగర్ వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు.తెలుగు సంస్కృతం హిందీ ఇంగ్లీష్ భాషలు వీరికి తెలుసు.ఈ భాషలలో రచనలు చేశారు.పద్యం, గద్యం పాట కథ నవల నాటకం అన్ని తెలుగు సాహితీ ప్రక్రియల లో రచనలు చేశారు. మలయశ్రీ మృతి పట్ల కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం సభ్యులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, గుండేటి బేబి రాణి, బుర్ర శ్యామల, రుద్రాంగి కమల, మాడిశెట్టి శ్రీనివాస్, ఓడెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్, సింగం పద్మ, సవిత కంకటి , ముత్యం భాగ్యలక్ష్మి తదితరులు సంతాపం ప్రకటించారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి: ఏప్రిల్, 11, ప్రభాతవార్త:**



శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రత్న కళ్యాణి మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, డీఈవో భోజన్న, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కూరగాయల కొమురయ్య

**వేములవాడ, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా కూరగాయల కొమురయ్య నియమితులయ్యారు. వేములవాడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమురయ్యకు పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పని చేస్తానని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కాగా కొమురయ్యను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# జ్యోతిరావుపూలే కు గా ఘనంగా నివాళులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**



జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా శ్రీనగర్ కాలనీలోని ఉద్యానవనములో గల జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు సమరసతా వేదిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే అణగారిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని స్త్రీ విద్యావంతురాలు అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని బాలికల కొరకు మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ పట్టణ కార్యదర్శి ఇల్లెందుల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# ఓదెలకు త్వరలో బాల వికాస్ వాటర్ ప్లాంట్

**ఓదెల,ప్రభాతవార్త:**

బాల వికాస్ వాటర్ ప్లాంట్ కోసం గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ప్రజల అవసరాల కోసం గత కొద్దిరోజులుగా బాలవికాస్ వారిని సంప్రదించి వినతి పత్రం ఇవ్వగా వారు వెంటనే స్పందించి గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం 2 బాలవికాస్ వాటర్ ప్లాంట్ లు కావాలి అని వారిని అడగగా బాలవికాస్ శుద్ధనీటికేంద్రం స్థల పరిశీలన కోసం ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ప్రసూన్ రెడ్డి ఓదెల మండల కేంద్రంకు వచ్చి త్వరలో ఓదెల గ్రామంలో 2 బాలవికాస్ వాటర్ ప్లాంట్ లను మంజూరు చేస్తామని వాటికి తగిన విధంగా గదులు సిద్ధం చేసుకోవాలి అని నీటి సౌకర్యం కల్పిస్తే వాటర్ ప్లాంట్ కు నీటి సామర్థ్యం కు తగినంత ఏర్పాట్లు చేస్తే త్వరలో ఓదెలకు బాల వికాస్ నుండి 2వాటర్ ప్లాంట్ మంజూరుకు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు

# ఆలోచించండి.. అమ్మానాన్న

## పిల్లలకు వాహనాలు అరచేతిలో ప్రాణాలు
## మూడు నెలల్లో తొమ్మిది మంది మైనర్ల మృతి







**మల్లాపూర్ ప్రభాతవార్త** ఈ ఏడాది గడిచిన మూడు నెలల్లో మైనా డ్రైవింగ్ పై 105 కేసులు నమోదు కాగా 9 మంది బాలలు ప్రమాదాలు మృతి చెందడం అందరినీ కలిసి వేస్తుంది. ప్రమాదాలు జరుగుతున్న మేల్కోరా ఐదు రోజుల్లో కిందట మైనర్ల డ్రైవింగ్ పై ట్రాఫిక్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 50 మందికి పైగా బాలలు వాహనాలు నడుపుతూ పట్టు బడ్డారు. మొదటి తప్పుగా భావించిన పోలీసులు తల్లిదండ్రులకు కౌన్సి లింగ్ చేసి వదిలిపెట్టారు. మరోసారి పిల్లలకు వాహనం విస్తే పెద్దలపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయినా ప్రతి రోజు ఎక్కడో ఓచోట మైనర్లు వాహనాలు నడుపుతూ కనిపిస్తున్నారు. ఓవైపు పోలీసులు చర్యలు తీసుకుంటున్న ప్రమాదాలు మృత్యువాత పడుతున్న పిల్లలకు వాహనాలు ఇస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. ముందే అప్రమత్తమైతేనే అడ్డుకట్ట మా అబ్బాయి బైకు బాగా నడుపుతాడు కార్ డ్రైవింగ్ అద్భుతంగా చేస్తాడు అంటూ తల్లిదండ్రులే పిల్లలకు వాహనాలు ఇస్తూ పనులకు ప్రామిస్తున్నారు. కొందరు పెద్దలు ద్విచక్ర వాహనాల వెనుక కూర్చొని పిల్లలకు బండి ఇస్తుంటారు. ఇదే అదునుగా పిల్లలు ఒంటరిగా వెళ్తూ ప్రమాదాల గురవుతున్నారు. ఇంటర్ దశలోనే పిల్లలకు బండి ఇస్తుండడంతో డిగ్రీలో చేరకముందే బైకు కొనియాలంటూ మారం చేస్తున్నారు. కొనివ్వకుంటే బలన వరమనాలకు పాల్పడుతున్న ఘటనాలు చర్చి చోటు చేసుకుంటున్నాయి. మైనర్ నడిపితే యజమానిపై కేసు అనిల్ మల్లాపూర్ ఎస్సై జిల్లావ్యాప్తంగా ఎక్కడ మైనర్లు వాహనం నడిపిన యజమాని పై కేసు నమోదు చేయనున్నారు. ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రైలు నిర్వహిస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు కూడా పింఛనున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 200162 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా ప్రతిరోజు తనిఖీలు చేస్తున్న మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకపై బ్రీత్ ఎనైజర్ పరీక్షలు పెంచనున్నారు. తనిఖీలతో పాటు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయనున్నారు.

# మెట్‌పల్లి వార్త

## జ్యోతిబాపూలే సామాజిక సంస్కరణలే నేటికీ ఆదర్శం

**ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు డా. ఆనంద్ బాబు**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మహనీయులు జ్యోతిబాపూలే ఆనాడు అవ లంబించిన సామాజిక సంఘ సంస్కరణలే నేటికీ ఆదర్శమని ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు ఆనందబాబు పేర్కొన్నారు. శనివారం జ్యోతి బాపూలే 199వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమా నత్వం విద్య వ్యాప్తి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా న్యాయ సలహాదారులు వెలుముల రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జి చొప్పరి అంజయ్య, కౌన్సిలర్ జక్కం బాబు, భూమయ్య, సాగర్, తోకల సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేవోజి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అజ్ఞాతంలో 42 సంవత్సరాలు గడిపి తన స్వగ్రహానికి చేరుకున్న మావోయిస్టు సెంట్రల్ కమిటీ కార్యదర్శి కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి ఆలియాస్ దేవోజిని ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన బీసీ సెల్ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జానశంకర్ లు కోరుట్ల పట్టణానికి వెళ్లి దేవోజీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన బాగోగులు తెలుసుకున్నారు. అజ్ఞాతంలో గడిపిన దినాలను తెలుసు కున్నారు. వారితోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ గ్రామంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డబ్బా గ్రామంలో మత్స్య కార్మికులు సొసైటీ చైర్మన్ సల్వాల రాజేశ్వర్ ఆధ్వర్యం లో జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి డబ్బా సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉపసర్పంచ్ రాపల్లి మహేష్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనంలో సర్పంచ్ గా గెలిచిన పుప్పాల లక్ష్మి మహేష్ లను, ఉప సర్పంచ్ రాపల్లి మహేష్, వార్డు సభ్యుడు బైండ్ల విశాలు ను ముదిరాజ్ కులస్తులు ఘనంగా సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, హైకోర్టు న్యాయవాది రాపల్లి శివకుమార్ , బైండ్ల సంజీవ్, పుప్పాల గజేందర్, కాంగ్రెస్ నాయకులు జాన శంకర్, బొజ్జ నరేందర్, నేమూరి శ్రీనివాస్, రాజారెడ్డి, గరిగే ప్రసాద్, బొజ్జ పెద్ద మల్లయ్య, బొజ్జ అశోక్, బొజ్జ మహేష్, సల్వాల ప్రవీణ్, నేమూరి సత్యన్న, తోకల దావీద్, బొజ్జ మహేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతిభాయి పూలే సేవలు చిరస్మరణీయం

**బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రామ్ రెడ్డి.**



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** సామాజికంగా జ్యోతిభాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం అని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి అన్నారు. శనివారం పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన ఫోటోకి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆనాడు పూలే తీసుకొచ్చిన సంఘ సంస్కరణలు ఈనాటికి ఆదర్శనీయంగా ఉన్నాయని అన్నారు. ఈనాటి యువతరం ఆయన ఆశయాలని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, ఎలముల రాంబాబు, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, రాంపల్లి జగన్, కాజీపేట స్రవంతి, ఆకుల మానస, రాజశేఖర్, రమణ, అశోక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త

ముదిరాజ్ సింహ సేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.... సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అనగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు తత్వవేత్త, గొప్ప సంఘ సంస్కర్త, సమానత్వంకోసం, సమసమాజ స్థాపనకోసం, వారు చేసిన కృషిని వారిసేవలను స్మరిస్తూ ...వారు చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ పాయనించాలని కోరుతూ వారికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ మల్లాపూర్ మాజీ అధ్యక్షులు రణవేణి మల్లేష్ , సర్పంచ్ తెలు నరేష్ పల్లి మధు ఉమ్మడి నాగరాజు , ఏనుగంటి నరేష్,తిప్పనవేని నవీన్,రెవెల్లి నవీన్ ముద్దం శ్రావణ్ ,యమా రాజమోళి,నెల్లి పోసన్న, బోండ్ల రవి, బోయినీ శేఖర్, ఉమ్మడి నివాస్ తదితరులు పాల్గొన్నారు



## బార్ ప్రెసిడెంట్, సెక్రటరీ లకు సన్మానం

మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:



ఇటీవల నూతనంగా ఎన్నికైన మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ నల్ల రాజేందర్ లకు మీడియాషన్ టీమ్ ఆధ్వర్యంలో శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ మీడియాషన్ టీమ్ కి తన వంతు ప్రోత్సాహం మరియు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మీడియాషన్ టీమ్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు ఉన్నారు.

## డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అన్ని శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. వైద్యుల సలహా సూచనలకు అందరూ ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో



వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు. వైద్య కళాశాల పనులు గడువులోగా పూర్తి చేయాలివైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు కృషి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సాధనకు కృషి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన మీ వాళ్ళు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం వారు అనేక పోరాటాలు చేసిన మహనీయుడు అన్నారు. వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పుకోవడం జరిగిందన్నారు .గతంలో ప్రగతిభవంలోకి మంత్రులు ఎమ్మెల్యేలకు కూడా ప్రవేశం లేకుండా ఉండేది కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రజాభవన్ లోకి సామాన్యులకు కూడా ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు .ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని విద్యాశాఖలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు .ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు



నాణ్యమైన భోజనంతోపాటు డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు .ప్రభుత్వం రాష్ట్రంలో 20 ఎకరాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారుప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన వెంటనే విద్యుత్ సరఫరా, నేతన్నలకు అందించే సబ్సిడీ లపై అనేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు .రైతులకు నేతన్నలకు వియోగదారులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు .నేతన్న పరిశ్రమ మరింత ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతినివాళులు

### అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే

### జయంతి వేడుకలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ముస్కాన్ పేట, పెద్దలింగాపూర్, దాచారంతో పాటు ఆయా గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను సర్పంచులు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. భరతమాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్ రెడ్డి, వసంత, రేణుక, ఉప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని, అతని ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాల్సిన సమయం ఆసన్నమైందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వ హన్మాండ్లు అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన జ్యోతిబా పూలే 199వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పర్వ హన్మాండ్లు మాట్లాడుతూ భారతదేశ తొలి సంఘ సంస్కర్త సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. రెండు వందల సంవత్సరాల క్రితమే



సమాజంలోని అసమానతలు, కుల వివక్షత, సమసమాజ స్థాపన కొరకు పోరాడి అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర మహాత్మ జ్యోతిబాపూలే కే దక్కుతున్నదని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా, మండల కమిటీ ముదిరాజ్ నాయకులతోపాటు అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘ గ్రామ కమిటీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఔషధాల దుర్వినియోగం సమాజానికి చేటు

...డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జూకంటి రాజు

రాజన్న సిరిసిల్లలో ఘనంగా 'డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంతెనింగ్ డే'

సిరిసిల్ల బ్యూరో , ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ..ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ ) డైరెక్టర్ జనరల్ షాన్వాజ్ ఖాసిం ఆదేశాలతో , జిల్లా కలెక్టర్ సూచనలతో శనివారం సిరిసిల్లలో 'డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులటరీ స్ట్రెంతెనింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలవాటు కలిగించే మందుల (హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ ) దుర్వినియోగం మరియు ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ విక్రయాలపై కెమిస్ట్స్ !! డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సమన్వయంతో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరించిన డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ జూకంటి రాజు మాట్లాడుతూ, మెడికల్ షాపుల యజమానులు మరియు ఫార్మసిస్టులు ఔషధాల విక్రయానికి సంబంధించి చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ డ్రగ్స్, అలవాటు కలిగించే మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాంటీబయోటిక్స్ మితిమీరిన వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఆరోగ్య వైద్యాధికారి రజిత గారు మరియు టీజీఎన్ బీ ఈగల్ ఫోర్స్ టీమ్ అధికారులతో కలిసి ప్రజల్లో అవగాహన పెంపొందించే కరపత్రాలను విడుదల చేశారు. మాదకద్రవ్యాల ప్రభావం యువతపై పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రతిజ్ఞ మరియు సత్కారంకార్యక్రమం చివరలో ప్రజారోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ జూకంటి రాజు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో , తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, బీ ఈగల్ ఫోర్స్ టీం సభ్యులు రాజమౌళి, నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రవీందర్, చేపూరి రాజేశం, కనక రాజేశం, దేవదాసు, ఎల్లంకి సతీష్ పలువురు అధికారులు, ఫార్మసిస్టులు మరియు మెడికల్ షాపుల యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దాబాలు మూసి వేయాలని పాలకవర్గం తీర్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రములో కొనసాగుతున్న దాబాలను మూసి వేయాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. సర్పంచ్ మామిడి రాజు అధ్యక్షతన పంచాయతీ కార్యాలయములో శనివారం అత్యవసర సమావేశము నిర్వహించగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ మహిళలు చేసిన ఫిర్యాదు మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఎవరైనా దాబాలలో మందు అమ్మినట్లయితే10 వేల రూపాయలు జరిమానా, పట్టించిన వారికి 5 వేల పారితోషికం ఇవ్వాలని తీర్మానించారు. అలాగే బెల్టు షాపు నిర్వాహకులు ఉదయం 9:30 నుండి రాత్రి 10:45 వరకు మాత్రమే అమ్ముకోవాలని పాలకవర్గం తీర్మానించారు.

# నకిలీ మందులు విక్రయించరాదు

### -జగిత్యాల డిఎస్పి రఘు చందర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నకిలీ మందులు విక్రయించరాదని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ పేర్కొన్నారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల పట్టణంలో అవగాహన సదస్సు,ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,హైదరాబాద్ నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరసింహమూర్తి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వి. ఉపేందర్ హాజరయ్యారు.సదస్సులో భాగంగా ముఖ్యంగా హ్యాబిట్ ఫామింగ్ నార్కోటిక్ డ్రగ్స్ ,యాంటీబయాటిక్స్ మితిమీరిన వాడకం వల్ల కలిగే అనర్థాల మీద జిల్లాలోని కెమిస్ట్లకు,ఫార్మసిస్ట్లకు ప్రత్యేక అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయించకూడదని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని అధికారులు ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల ప్రెసిడెంట్ జి. హేమంత్, ట్రెజరర్ సుధీర్, జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. నర్సయ్యతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు రవీందర్, శంకర్ జిల్లాలోని అధిక సంఖ్యలో కెమిస్ట్లు, ఫార్మసిస్ట్లు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలో నిర్వహించిన ర్యాలీ ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

### -పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



సామాజిక విప్లవ పితామహుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత సమాజంలో సమానత్వం, న్యాయం,విద్య కోసం పూలే చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు.కుల,మత,లింగ భేదాలు లేని సమసమాజ నిర్మాణమే ఆయన ప్రధాన ఆశయమని,ఆ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని నమ్మిన పూలే,బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి మహిళా సాధికారతకు బాటలు వేశారని గుర్తుచేశారు. బాల్య వివాహాలు,సతి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని పూలే అప్పట్లోనే గళమెత్తారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, మానాల కిషన్, బ్రహ్మాండభేరి నరేష్, పాపన్న శ్రీనివాస్, పిండేరు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.పూలే చూపిన సామాజిక సంస్కరణల బాటలో నడుస్తూ విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నాయకులు పిలుపునిచ్చారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా దినేష్ ప్రమాణ స్వీకారం

### -మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి అభినందనలు

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు అర్షకోట రాజగోపాల్ రావు జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సంగనభట్ల దినేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని సుమంగళి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని దినేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రావు మాట్లాడుతూ దినేష్ నాయకత్వంలో జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన నిలయాలుగా నిలవాలని, విద్యార్థులు, యువతకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ లైబ్రరీలు, ఈరిసోర్సులు ఏర్పాటు చేయాలని, బీర్ పూర్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామాలలో గ్రంథాలయ ఏర్పాటుకు తగిన కృషి చేయాలని కోరారు. గ్రామాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ప్రత్యేక పుస్తకాలు, మార్గదర్శక సదస్సులు ఏర్పాటు చేస్తూ, వినూత్న కార్యక్రమాలతో జగిత్యాల జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల శాసనసభ్యుల సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య , కోరుట్ల కాంగ్రెస్ శాసనసభ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర హోమం, కుమారిపూజలతో ఆధ్యాత్మిక కాంతులు

### ధాన్య, పుష్పాధివాసాలతో వైభవం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

లోకమాత శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో భక్తి వాతావరణం రోజురోజుకు ఉత్సాహాన్ని సంతరించుకుంటోంది. మహోత్సవం మూడవ రోజు అయిన శనివారం ప్రత్యేక పూజలు భక్తుల పాల్గొనికతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, నిత్యపూజలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. అనంతరం నిర్వహించిన రుద్ర హోమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంచింది. కుమారిపూజ కార్యక్రమం విశేష ఆకర్షణగా నిలిచి, సంప్రదాయ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. ధాన్య, పుష్పాధివాస కార్యక్రమాలు ఆలయ వాతావరణాన్ని పవిత్రంగా మార్చి, ప్రతిష్ఠా మహోత్సవానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమాల్లో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి మాజీ శాసన సభ్యులు రవిశంకర్, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, కొడిమ్యాల మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తదితర నాయకులు మహోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



# జగిత్యాల వార్త



## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి జగిత్యాల్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. జగిత్యాల్ లోని ధరూర్ క్యాంపులో ఫూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఫూలే ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు.ఈ ఉత్సవాల్లో తెలంగాణ జాగృతి జగిత్యాల్ బీసీ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు రాజేందర్ రావు, రిజవాన్, నక్కల నరేందర్, రౌట్ల రాజేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



భారతదేశ సామాజిక విప్లవ పితామహుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, సీనియర్ నాయకులు నక్క సతీష్ ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన గొప్ప మహనీయుడు పూలే అని కొనియాడారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని, హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్ ఫలితాల వేట ఇక సులభం

### వాట్సాప్‌లోనే రిజల్ట్స్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ఇంటర్మీడియట్ ఫలితాల కోసం వేచి చూస్తున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ఏప్రిల్ 12న విడుదల కానున్న ఫలితాలను ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా,నేరుగా మీ మొబైల్‌లోని వాట్సాప్ ద్వారా పొందే వెసులుబాటును కల్పించింది. రాష్ట్ర ఐటీ,ఈసీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని మీసేవ వాట్సాప్ చాట్‌బాట్ ఈ సరికొత్త సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చింది.సాధారణంగా ఫలితాలు విడుదలైన సమయంలో వెబ్‌సైట్లు సర్వర్ సమస్యలతో మొరాయిస్తుంటాయి.దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతుంటారు.ఒక్క మెసేజ్‌తో రిజల్ట్స్ పొందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.మీ ఫోన్‌లో 8096958096 నంబర్‌కు వాట్సాప్‌లో ఆ నంబర్‌కు "హాయ్" అని మెసేజ్ చేసి చాట్‌బాట్ స్పందించాక "బిఐఈ ఎగ్జామ్ రిజల్ట్ "ఆప్షన్‌ను ఎంచుకోని.మీ హాల్ టిక్కెట్ నంబర్,సంవత్సరం, స్ట్రీమ్ వివరాలు నమోదు చేసిన వెంటనే పిడిఎఫ్ రూపంలో మీ స్క్రీన్ పై మీ యొక్క ఫలితాలు ప్రత్యక్షమవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,నవంబర్ 2025లో ప్రారంభించిన ఈ చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇప్పటికే 580కి పైగా సేవలను అందిస్తున్నామని తెలిపారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం చదువుతో ఉన్నతంగా ఎదగాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

సమాజ సంఘసంస్కర్త,జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్,డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్షీ ్మ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిరక్ష ్యం చేయవద్దని యువతకు సూచించారు.ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని,బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి, బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు.అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందన్నారు.జ్ఞానంతో సమస్యలు పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు మేయర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## అబ్బురపరిచిన అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

విద్యార్థులకు వ్యాపార లావాదేవిల గురించి తెలియపరచవలసిన అవసరం చాలా ఉందని,వారికి డబ్బు ప్రాముఖ్యతను తెలియపరచిన వాళ్ళమవుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శనివారంకొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వినూత్నంగా సృజనాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రోజువారి కార్యకలాపాలలో వ్యాపారం చాలా కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ వ్యాపారం గురించి విద్యార్థులకు తెలియజేయాలని, వారు డబ్బులను పోగు చేసుకుంటారని అదేవిధంగా ఏ వస్తువు ఏ విధంగా మనకు ఉపకరిస్తుందో తెలుస్తుందని చెప్పారు.నేడు ప్రపంచాన్ని శాసిస్తున్నటువంటి వ్యాపారారంగంలో అనేక రకాలుగా లావాదేవీలు చోటు చేసుకుంటాయని అదేవిధంగా వ్యాపారాలు వివిధ రకాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రధానంగా విదేశాల్లో ట్రేడింగ్ ద్వారానే దేశ అభివృద్ధి తెలుస్తుందన్నారు.వ్యక్తిగత అభివృద్ధి సైతం వ్యాపారం తెలుస్తుందని చెప్పారు. వ్యాపారం చక్కగా కొనసాగించినట్లయితే సమాజాభివృద్ధి చాలా చోటు చేసుకుంటుందన్నారు.తలసరి ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. వివిధ రకాల వ్యాపార ప్రమాణాలను సైతం విద్యార్థులకు తెలియపరిచారు.విద్యార్థులు ప్రదేశించినటువంటి విధానాలు చాలా ఆలోచింపచేయడమే కాకుండా నిజమైన మార్కెట్ ను తలపించే విధంగా ప్రదర్శనను రూపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఛైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షుడు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వహక అధ్యక్షుడు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు,తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేపట్టాలి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతోత్సవాల పురస్కరించుకొని టి ఏ వైయస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర సంపత్, టి ఏ వై ఎస్ మండల శాఖ అధ్యక్షుడు జీడి శ్యామ్ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడి శ్యామ్ మాట్లాడుతూ ఈనెల 14న జరిగే దళిత సంఘాల నేతలు, అంబేద్కర్ వాదులు అభిమానులు బీసీ, మైనార్టీ సోదరులు ఎస్సీ, ఎస్టీ ఏక ఖండంతో ఒక బాబా సాహెబ్ ఆలోచ విధానాన్ని బలపరచడానికి ఆయన జయంతి సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్ర సురేష్,, టి ఏ వై ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుక్క శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం మానకొండూరు గ్రామ అధ్యక్షుడు ఇరుగురాళ్ల లక్షీ ్మనారాయణ, సంతోష్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## జిల్లా కోర్టులో పూలే జయంతి వేడుకలు

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో




శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్,ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జ్యోతి రావు పూలె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తుల అభివృద్ధి పట్ల తనకున్న ఆలోచనలను ఆచరణలో పెట్టిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పై కోర్టులో దాఖలైన ఎలక్షన్ పిటిషన్

**కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:**

కరీంనగర్ నగర మున్సిపల్ ఎన్నికల్లో ఓ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన ఓ అభ్యర్థిపై జిల్లా కోర్టులో బిఆర్ఎస్ అభ్యర్థి ఎడ్ల గీత ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేసారు.ఓ అభ్యర్థి సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ అసంపూర్తిగా ఉందని, తనతో పాటు కుటుంబ సభ్యుల ఆస్తులు, అప్పులను పూర్తిగా వెల్లడించలేదని ఇది ప్రజలను, ఎన్నికల సంఘాన్ని కుట్రపూరితంగా మోసం చేయడమేనని గీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పూర్తి సమాచారం ప్రజలకు తెలియడం వారి ప్రాథమిక హక్కు అని, అప్పుడు మాత్రమే ప్రజలు సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని గీత తెలిపారు.గెలుపొందిన అభ్యర్థి దురుద్దేశ్యపూర్వకంగానే పూర్తి వివరాలు వెల్లడించలేదని ఆమె దాఖలు చేసిన పిటిషన్ లో పేర్కొన్నారు.ఈ పిటిషన్‌ను జిల్లా న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.


## జ్యోతిరావు పూలే కృషి వల్లనే మహిళలు ముందంజ..

**గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ పచ్చునూరులో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మహిళల విద్యాభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి వల్లనే నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ అన్నారు. శనివారం మానకొండూరు మండల కేంద్రంలోని పచ్చునూర్ గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంఘసంస్కర్త ఆయనను కొనియాడారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాముల రమణ, పిట్టల మల్లేష్, గోపు మైపాల్ రెడ్డి, ఎలకపల్లి సంపత్, సుధాకర్ రమాకాంత్,చిలగాని ఆంజనేయులు, పిన్నింటి సుధాకర్ రెడ్డి, కొమురయ్య, బోస్, లౌకిక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు..

కమలాపూర్: ప్రభాత వార్త.

మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద డా++ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కోలుగూరి రాము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్ కమలాపూర్ ఉప




సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ శనిగారపు వంశీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కమలాపూర్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మోటం కుమార స్వామి పుల్ల శోభన్ బాబు పుల్ల శ్రీనివాస్ 13 వార్డు సభ్యులు పుల్ల ఐలయ్య 16 వ వార్డు సభ్యులు జన్ను స్వప్న భిక్షపతి 14 వార్డు సభ్యులు మాట్ల రవీందర్ మాజీ సర్పంచ్ . అంకూస్ మాజీ ఎంపీపీ,ఎంపిటిసి, ఎమ్మార్పీఎస్, నాయకులు చిలువేరు సంపత్ అకునూరి సాంబయ్య, ఎంప్లాయ్ అసోసియేషన్ నుండి పుల్ల శంకర్ కానిస్టేబుల్, పలువురు సామాజిక కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి రావు పూలే, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే గొప్పతనం గురించి మాట్లాడుతూ, ఆయన సమానత్వం, విద్య, స్త్రీ సాధికారత కోసం చేసిన కృషిని ప్రశంసించారు. ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పూలే ఆదర్శాలు మనందరికీ ప్రేరణగా నిలుస్తాయని, ఆయన కలలు నిజం చేసేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం మనకు చూపే మార్గం ఏమిటంటే, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల సాధికారతకు, విద్య ప్రచారానికి కృషి చేయడం. ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి, సమాజాన్ని మెరుగుపరచడంలో మన వంతు కృషి చేద్దాం.

## ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోం-- వి. ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దేశంలో బిజెపి పార్టీ అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోమని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి పరిశీలకులు, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శులు దెక్కపాటి ఆడమ్ రాజ్, కాశపాక రాజేష్ లకు ఆయన బూత్ లెవెల్ కమిటీ ఇంచార్జీ ల లిస్టులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశంలో ఎస్ఐఆర్ విధానం వల్ల పన్నెండు రాష్ట్రాల్లో ఓట్లను తొలగించడం జరిగిందని, ఇలాంటి తప్పులు తెలంగాణలో జరగకుండా ఉండడానికి నియోజకవర్గ పరిధిలో ప్రతి బూత్ కి బూత్ లెవెల్ కమిటి మెంబర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వారన్నారు. దేశంలో బిజెపి పార్టీ అవలంభిస్తున్న విధానాలను ఎండగడుతూ ఎస్ఐఆర్ పేరుతో అక్రమ చొరబాటుదారుల పేరు చెప్పి పేద, మధ్య తరగతి ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర పిసిసి తో పాటు డిసిసి లకు కూడా ఈ సమాచారం వద్ద ఉంటుందని అన్నారు. ఏదైనా ఓటు హక్కు విషయంలో సమస్య ఏర్పడినప్పుడు పరిష్కారానికి ఈ కమిటి చొరవ చూస్తుందని, బీహార్ రాష్ట్రంలో అక్రమ చొరబాటు దారుల పేర్లతో అనేక మంది మైనారిటి, బిసి,ఎస్సీ ఓట్లను తొలగించారని, దీనిపై రాహుల్ గాంధీ వివరంగా ఎన్నికల కమిషన్ కు నివేదిక సమర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, అధికార ప్రతినిధి సొల్లు బాబు, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం.....

### పూలే ఆశయాలను ముందుకు నడిపించాలి.....

### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు నడిపించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో మున్సి పల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం,




కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని అన్నారు. 1873 సెప్టెంబరు 24న,ఫులే తన అనుచరులతో కలిసి,దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడనీ తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు,కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడనీ అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారత దేశంలో తొలి మహిళా విద్యకు మార్గదర్శకులనీ అతను మహిళలకు,తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడనీ తెలిపారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారనీ విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని అలాంటి వారి జయంతి జరుపుకోవడం కాదు వారి ఆశయాలను కూడా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

జమ్మికుంట పట్టణంలోనీ చాణక్య డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు 1873 సెప్టెంబరు 24న,ఫులే తన అనుచరులతో కలిసి,దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చాన్నారు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో తొలి మహిళా విద్యకు మార్గదర్శకులు అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని, అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అలాంటి వారి జయంతి జరుపుకోవడం కాదు వారి ఆశయాలను కూడా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాణక్య డిగ్రీ కళాశాల యాజమాన్యం దబ్బెట రవీందర్, ప్రభాకర్, సదయ్య, రాము పాల్గొన్నారు.




## మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్థాం..

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. అంతరాలు లేని, దోపిడీ లేని, నవ సమాజం కోసం ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. శనివారం మహాత్మ జ్యోతిబాపూలే 199వ



జయంతి సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన జాతులకు విద్య అందడం కోసం పూలే జరిపిన ఆత్మగౌరవ పోరాటం మరువలేనిదని అన్నారు. సమాజంలో అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఎన్నో అవమానాలు, ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైన బలహీన వర్గాలకు విద్యను అందిం చడం కోసం తన జీవితాన్ని ధారా పోశారన్నారు. తన భార్యతో కలిసి దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించి నాటి కుల ఆధిపత్య ఉన్మాదులకు సవాలు విసిరిన ధైర్యశీలీ అని కొనియాడారు. జ్యోతిబాపూలే స్ఫూర్తితో జనాభా ప్రాతిపాదికన బీసీలకు 52 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. నాడు జ్యోతిబాపూలే ప్రజలందరికీ విద్య అందుబాటులో ఉండాలని ఆశిస్తే నేడు బిజెపి ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ, కాషాయకరణ చేసి అశాస్త్రీయ భావాలకు బీజం వేస్తున్నదని విమర్శించారు. విద్య ద్వారా సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయని, కానీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యలోకి కార్పొరేట్ శక్తులకు అనుమతులు ఇచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, వేల్మారెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు జక్కుల రమేష్ యాదవ్, గేరా రాజకుమారి, మదనయ్య, కిరణ్, రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని ధర్మారం గ్రామంలో శనివారం బాలవికాస మహిళా సభ్యురాలు కందికట్ల పద్మ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి పద్మ ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఏటా వేసవి ప్రారంభానికి ముందు బాల వికాస ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం బాలవికాస కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఏరియాలలో 136 గ్రామాలలో ఈ చలివేంద్రాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి దాతలు విరివిగా ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా దాత కందికట్ల పద్మ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాననీ ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాటసారుల దాహం తీర్చడం నాకు ఒక వరం లాగా అనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కౌన్సిలర్ పోలు దివ్య మాట్లాడుతూ ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని బాటసారుల దాహార్తి తీర్చడానికి ఇదొక గొప్ప కార్యక్రమమని, పద్మలాంటి వాళ్లు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కే సుమలత, ఏ స్వాతి, ఆసియా, బాలవికాస సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై ధాన్యం ఆరబెట్టిన...రైతులకు నోటీసులు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణ వంక మండలం లోని ప్రధాన రహదారుల వెంట గ్రామాల రైతులు ,రహదారులను మొక్కజొన్న, వరి పంట ధాన్యాన్ని ఆరబెట్టేందుకు వినియోగించడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నందున,వెంటనే రోడ్లపై ధాన్యాన్ని తొలగించి గ్రామాల్లోని ఖాళీ స్థలాలను వాడుకోవాలని శనివారం పోలీసులు రైతులకు నోటీసులు జారీ చేశారు.



# దేశాభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనలు దిక్సూచి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

దేశాభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనలు దిక్సూచి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం అభివృద్ధి చెందాలంటే పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, వాటిని అమలు చేయడం ద్వారానే సామాజిక అసమానతలను తొలగించవచ్చని పేర్కొన్నారు. సామాజిక సమానత్వ సాధన కోసం అప్పటి సమాజంలో పూలే చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బాలికల విద్యపై పూలే దంపతులు ఎంతో చిత్తశుద్ధితో



పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని వారు బలంగా ఆకాంక్షించారని తెలిపారు. అంతకంటే ముందు పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినుల కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్‌కు గ్రీన్ సిగ్నల్

**రూ. 8.77 కోట్లు మంజూరు.. జీవో 170 జారీ**

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణరావు కృషి ఫలితం**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ పట్టణ ప్రజల చిరకాల స్వప్నమైన ఊర చెరువు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ. 8 కోట్ల 77 లక్షల 50 వేల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో నంబర్ 170 జారీ చేసింది. ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సుల్తానాబాద్ ఊర చెరువును ఆధునికీకరించి మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో పలువురు పాలకులు చెరువు అభివృద్ధి పేరుతో హామీలు ఇచ్చినా అమలు కాలేదని, దాంతో చెరువు కట్ట బలహీనపడి ప్రమాదకర పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొన్నారు. సాగునీటి సరఫరా కూడా దెబ్బతిని రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చెరువును సుందరీకరించడంతో పాటు కట్టను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ఎమ్మెల్యే విజయరమణరావు కృతజ్ఞతలు తెలిపారు.చెరువు అభివృద్ధితో సాగునీటి స్థిరీకరణకు తోడు భూగర్భ జలాలు పెరిగి సుల్తానాబాద్ పట్టణంలో త్రాగునీటి సమస్యకు ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు.సుల్తానాబాద్, సుగ్లాంపల్లె, కందునూరుపల్లె సహా పరిసర గ్రామాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే విజయరమణరావుకు సుల్తానాబాద్ ప్రాంత ప్రజలు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జనగణన ప్రక్రియలో ఫిజికల్ వెరిఫికేషన్ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జనగణన ప్రక్రియలో ఫిజికల్ వెరిఫికేషన్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయాల్లో హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనగణన కార్యక్రమం ఎంతో కీలకమైనదని, దీనిని అధికారులు బాధ్యతగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి బ్లాక్‌ను ఫిజికల్ వెరిఫికేషన్ చేయడం ద్వారా మాత్రమే కచ్చితమైన వివరాలు సేకరించడం సాధ్యమవుతుందని వివరించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ఆలయాలు, ల్యాండ్‌మార్క్‌లను ఆధారంగా చేసుకుని బ్లాక్ మ్యాపింగ్ పక్కాగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడా సమాచారం అసంపూర్తిగా ఉండకూడదని, ప్రతి ఇంటి జాబితా స్పష్టంగా



నమోదు కావాలని ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం జనగణన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిప్యూటీ తహసిల్దార్ విజయ్ తో పాటు ఇతర రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహా సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

**-బీజేపీ రామగుండం ఇంచార్జ్**

**కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహా సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం గోదావరిఖనిలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ సామాజిక సంస్కరణల పితామహుడు పూలే అని, సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమైనవని వెల్లడించారు. మహిళా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ తొలి పాఠశాలలను నెలకొల్పడం ద్వారా పూలే విప్లవాత్మక మార్పులు తెచ్చారని వివరించారు. రైతులు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. సత్యశోధక సమాజం ద్వారా మానవత్వం, సమానత్వ విలువలను ప్రచారం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పూలే ఆశయాల సాధనే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎమ్మెస్) నాయకులు యాదగిరి సత్తయ్య, బీజేపీ జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ, నాయకులు క్యాతం వెంకటరమణ, సులువ లక్ష్మీ మనర్సయ్య, పంగ రవి, వెల్తూరి రజిత రాజయ్య, జక్కుల పద్మ ప్రవీణ్, అంకరి భరత్, గంగరాజు, బియ్యాల మహేందర్, పరకాల మురళి, జక్కన బాలు, మీస వికాస్, హనుమాండ్ల వెంకటేష్, శిలారపు కళ్యాణ్, ఏరుకొండ తిరుపతి, అల్చేరి గౌరీ శంకర్, బుంగ మహేశ్ పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

## గొల్లపల్లె పద్మశాలి వాడలో సీసీ రోడ్ పనులకు శ్రీకారం

**5 లక్షల వ్యయంతో అభివృద్ధి పనుల ప్రారంభం**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆకెనపల్లి గ్రామం గొల్లపల్లె పరిధిలోని పద్మశాలి వాడలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ దంపతులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతి మాట్లాడుతూ, పద్మశాలి వాడలో రహదారి సమస్య చాలా కాలంగా ఉందని, వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ..5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.సుధాకర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి వాడలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.గ్రామస్తులు ఈ పనుల ప్రారంభంపై సంతోషం వ్యక్తం చేస్తూ, త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ దగ్గర బడుగు ,



బలహీన వర్గాల ఆశాజ్యోతి ,సామాజిక తత్వవేత్త , నవయుగ వైతాళికుడుమహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి ఫోటోకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకుడు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1827 ఎప్రిల్ 11న జన్మించిన పూలే కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అని బడుగు , బలహీన వర్గాల హక్కుల సాధనకై పరితపించిన యోధుడు అని అణగారిన వర్గాల అభ్యున్నతికి , మహిళా సాధికారతకు పాటుపడిన ధీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు స్త్రీ అంటే వంటిటి కుందేలు అని భావించే ఆరోజులలో పూలే ఆడపిల్లల చదువుల కొరకు పోరాడారు అని తన సతీమణి సావిత్రి బాయి పూలే విద్యను అభ్యసించిడానికి స్వయంగా ప్రోత్సాహించారు అని అన్నారు అలాగే అంటరాని తనం అమానుషం అని కుల మత రహిత సమాజం కోసం ఎంతో కృషి చేశారని వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివు పటేల్,సాతూరి రాజేశం, కుంచం మల్లయ్య, రాపోలు హనుమంతరావు, కర్క మోహన్ రెడ్డి, మాటూరి ప్రేమ్ కుమార్, మురం యాకయ్య, పిట్టల రాయమల్లు,తూడి సతీష్, జిజ్జురి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డీజీపీ రాక

గోదావరిఖనిలో అధికారుల నివాస గృహాల ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**నగరంలోని ఐబీ కాలనీలో నిర్మించిన ఆర్మ్డ్ అధికారుల సిబ్బంది నివాస గృహాల సముదాయాన్ని నేడు ఉదయం రాష్ట్ర డీజీపీ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఐజీపీతో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ గృహ సముదాయం ఆధునిక సదుపాయాలతో రూపొందించబడింది. కార్యక్రమ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. డీజీపీ రాకతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. స్థానిక అధికారులు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు.

## మల్యాల లో రామాలయం నిర్మాణానికి కమిటీ ఏర్పాటు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్దెర కాలని సమీపం లో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి నిధుల సేకరణకై శనివారం గ్రామస్తులు సమావేశమై కమిటీని ఏర్పాటు చేశారు,గౌరవ అధ్యక్షులు గా సర్పంచ్ బోట్ల జయప్రసాద్, అధ్యక్షులుగా ఎల్లాల జనార్దన్ రెడ్డి లతో పలువురు కమిటీని నియమించారు, రామాలయం నిర్మాణానికై గ్రామస్తులందరూ విరాళం అందించి నిధుల సమీకరణకు సహకరించాలని, ఆదివారం రోజు నిధుల సేకరణ కార్యక్రమాన్ని రేణుక ఎల్లమ్మ గుడి నుండి ప్రారంభించడం జరుగు తుందని కమిటీ సభ్యులు తెలిపారు,

## ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :




మహనీయుడు జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు న్యాతరి ప్రభాకర్, న్యాయ సలహాదారులు కోడం అజయ్, గౌరవ సలహాదారులు న్యాతరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ, పూలే సమాజంలోని అట్టడుగు వర్గాలకు విద్య ప్రాధాన్యతను తెలియజేసేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. విద్య ద్వారానే ఎస్సీ, ఎస్టీ వంటి వర్గాల అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. అలాగే, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ విద్యా విస్తరణకు కృషి చేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చిలుక రాజేశం, ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి రాకేష్, ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్, ముఖ్య సలహాదారు సంకేనపల్లి లక్ష్మణ్, కల్వల శ్రీనివాస్, తిప్పారవు దయాకర్, ఆరేపల్లి ఇలారావు, ఎనగందుల నాంపల్లి, గొర్రె వెంకటస్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, ఆరేపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాపూర్ లో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ దండే

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శనివారం వేసవికాలం దృష్ట్యా చలివేంద్రం సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిప్ప అరుణ్, బోడిగె లక్ష్మణ్, పబ్బాల శంకర్, శేరి నర్సింగ్, జన్నారపు పద్మ, మారం నాగరాజు, టెక్కం రమేష్, గన్ను లక్ష్మారెడ్డి, వడ్లకొండ సురేష్, చిన్నయ్య, శ్రీరాముల అంజయ్య, మహి, నర్సయ్య, బొమ్మనవేని కోమురయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మిన్నంటిన పూలే జయంతి వేడుకలు

**సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే**

**పూలే ఆశయ సాధనే లక్ష్యం**

**యువతకు దిక్సూచి పూలే సిద్ధాంతాలు**

**బాలరాజ్‌పల్లి సర్పంచ్ కంటూరి అంజమ్మ లక్ష్మయ్య**

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం బాలరాజ్‌పల్లి గ్రామంలో సామాజిక విప్లవకారుడు, బహుజన వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలోని పూలే విగ్రహానికి బాలరాజ్‌పల్లి సర్పంచ్ కంటూరి అంజమ్మ లక్ష్మయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, మహిళా సాధికారతకు పూలే వేసిన పునాదులు నేటి సమాజానికి దిక్సూచి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప



సర్పంచ్ కోరికంటి హరికిషన్, గ్రామ పాలకవర్గ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు పూలే పట్ల ప్రజలకున్న గౌరవానికి ప్రతీకగా నిలిచాయి. సామాజిక అసమానతల తొలగింపునకు ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం అందరి సమక్షంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్, సర్పంచులు దండే వెంకటేశ్వర్లు, నాంపల్లి సంపత్ కుమార్, సూర ప్రభుదాస్, జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, కొమ్ము పోశాలు, విగ్రహ దాత జూలపల్లి మాజీ సర్పంచ్ ధారబోయిన నర్సింగ్ యాదవ్, విగ్రహ నిర్వాహకులు బాలరాజ్ పల్లి మాజీ ఉపసర్పంచ్ అదువాల తిరుపతి, కోరికంటి మల్లయ్య, ఎదుల్ల కనకయ్య, మెరుగు రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొని పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని పూలే చిత్రపటానికి నీరాజనాలు అర్పించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం గ్రామ యువకులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తీగల అశోక్ మాట్లాడుతూ కులవివక్షతకు అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు అని స్త్రీ స్వాతంత్యానికి స్త్రీ చదువుకు ప్రాముఖ్యతను ఇచ్చి సంగం లో వారి గుర్తింపు కోసం పోరాడిన మహనీయుడు అని భారత దేశ ప్రజలు ఈయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకెండ్ల నర్సయ్య, సంకెండ్ల లక్ష్మి నర్సయ్య, సీపెల్లి అంజయ్య, మామిడిపెల్లి చంద్ర శేఖర్, కొక్కుల భద్రయ్య, గుండు సాగర్, దాడి నాగరాజు, పురేళ్ళ సంపత్, శ్రీనివాస్, ఇమామ్, నరేందర్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## మల్యాల లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి

మల్యాల/ప్రభాతవార్త



సామాజిక సంఘ సంస్కర్త, స్త్రీ విద్య ప్రోత్సాహకుడు, సత్య సోధ సమాజ స్థాపకుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని శనివారం మల్యాల మండల కేంద్రంలో నిర్వహించారు, ఈ సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక బ్లాక్ చౌరస్తాబాద్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందు బాపులే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, అనంతరం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు, కార్యక్రమంలో అంబేద్కర్ మండల యువజన సంఘం అధ్యక్షులు పూదూరి గంగ స్వామి, నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బోట్ల ప్రసాద్, మ్యాక లక్ష్మణ్, అనిల్, చిన్న దుర్గయ్య, రాజేశ్వర్ రెడ్డి, జనగరం తిరుపతి, జనగాం రాములు, గుడిసె రవి తదితరులు పాల్గొన్నారు,

## పాత్రికేయ కుటుంబానికి ఫిక్స్ పాజిట్ బాండ్ అందజేత

రామడుగు, ప్రభాతవార్త :

చొప్పదండి మండలం వార్త విలేకర్ సంబోజి శేఖర్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. కాగా శేఖర్ కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గుమ్లాపూర్ మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీ నారాయణ, శేఖర్ కూతురైన సంబోజి భాను హర్ష పేరుమీద మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పదివేల రూపాయలు డిపాజిట్ చేసి, ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను శేఖర్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ శేఖర్ మరణం సమాజానికి తీరనిలోటన్ని చాలా సంవత్సరలుగా పత్రికా రంగంలో పనిచేసి ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా అనేక వార్తలు రాసి ప్రజల న్యాయం చేసిన వ్యక్తి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక వార్తల అందించిన వ్యక్తిగా, తెలుగు భాష పండిత్ గా, స్కూల్ టీచర్ గా అనేకమంది విద్యార్థులకు చదువు నేర్పిన గురువుగా ఎన్నో సామాజిక సేవలు అందించినట్లు తెలిపారు. పట్టణంలోని శ్రీజ్ఞాన సరస్వతి ఆలయం నిర్మాణానికి ముఖ్య పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. కుటుంబం దీనాతి దినస్థితిలో ఉన్నందున వారి సేవలను గుర్తించి ఆర్థిక సాయం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో చేసిన సేవలను కొనియాడారు.. ఇంకాదాతలు తమరికి తోచిన విధంగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలన్నారు.. ఈ కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య, సంబోజి సునీల్, యమ రమేష్, కోట శ్రీనివాస్, బత్తుల నరేష్, కల్లెం నవీన్, తదితరులు పాల్గొన్నారు



# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే కేసిఆర్ కప్

## కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చెల్మెడ

రుద్రంగి ప్రభాత వార్త:

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే కేసిఆర్ కప్ టోర్నమెంటు నిర్వహించడం జరుగుతుందని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టి ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కేసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను చెల్మెడ లక్ష్మీనరసింహరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ పేరుతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కేసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా జపుగుతుందని. గ్రామీణ యువత మరింత ఉత్సాహంగా రాణిస్తూ ముందుకు ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని. రుద్రంగి మండలంలో 5 జట్లు పాల్గొంటాయని. ఇందులో గెలిచిన మొదటి విజేతకు 50 వేలు, రన్నరప్ విజేతకు 25 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 12 మండలాల నుండి



గెలిచిన 24 జట్లు జిల్లా స్థాయిలో ఆడుతారని అందులో గెలిచిన మొదటి జట్టుకు 2 లక్షలు, రన్నరప్ విజేతకు ఒక లక్ష రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్,మంచే రాజేశం, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, దయ్యాల పెద్దులు, గెంటె ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విరాట్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజిపేట ఉపమండలంలోని మల్లారం ,లింగంపల్లి ,బొల్లారం,జయవరం గ్రామాలలోని ధార్మిక సంస్థలు ,కుల సంఘాలు ,వాణిజ్య సంఘాలు ,వినాయక మండపం నిర్వాహకులు ,బజన మండలులు ,యువజన సంఘాలు మరియు హిందూ బంధువులు అందరూ పెద్ద సంఖ్య లో పాల్గొని రేపు జరగబోయే హిందూ బంధువుల ఐక్యతతో విరాట్ హిందూ సమ్మేళనన్నీ విజయవంతం చేయగలరు . ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు సామ లచ్చిరెడ్డి మరియు జంకె మధు , సండేసారి మల్లికార్జున్ , బూరుగుపల్లి పరమేశ్, బుర్ర వినోద్, లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, కల్లెట్ల నరేష్, కంటే మల్లయ్య , జుల బాలయ్య పాల్గొని హిందూ సమాజ ఐక్యత, సనాతన సంప్రదాయాల పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపుదల లక్ష్యంగా ఈ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ధర్మ బోధనలు, సంస్కృతి పరిరక్షణపై ప్రసంగాలు, యువతలో సనాతన విలు



వలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హిందూ విలువలు, ఆచారాలు, సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. సమాజంలో ఐక్యత పెంపొందితేనే భవిష్యత్ తరాలకు సనాతన ధర్మం సురక్షితంగా అందుతుందని వారు అభిప్రాయపడ్డారు. పరస్పర సహకారం, సోదరభావం, సామాజిక సమగ్రత పెంపొందించడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ కార్యక్రమం హనుమాజిపేట గ్రామం లోని స్కూల్ దగ్గర సాయంత్రం 4.30 నిమిషాలకు నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమం అనంతరం భోజనాల ఏర్పాట్లు ఉన్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ధర్మ ప్రేమికులందరికీ హృదయపూర్వక ఆహ్వానం తెలిపారు.




## మహిళా విద్యకు పునాది వేసిన మహానీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే

### మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



మహిళా విద్యకు పునాది వేసిన మహానీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ 19వ శతాబ్దంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్యా సాధనే లక్ష్యంగా పోరాడిన అసాధారణ యోధుడు జ్యోతి బా పూలే అని కొనియాడారు. 1848లోనే పూణేలో తన భార్య సావిత్రి బాయి పూలేతో కలిసిబాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సత్యశోధకక్ సమాజ్‌ను నెలకొల్పి సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళా విద్యా వికాసానికి పునాది వేసిన మహానీయుడిగా చరిత్రలో నిలిచిన పూలే ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక మార్పు కోసం ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంచేందుకే కేసిఆర్ కప్

ప్రభాత వార్త కోనరావుపేట:

యువతలో క్రీడానైపుణ్యాన్ని పెంచేందుకే కేసిఆర్ కప్ టోర్నమెంటు నిర్వహిస్తున్నామని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టి ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో కేసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను చెల్మెడ లక్ష్మీనరసింహరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భముగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ పేరుతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కేసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా జపుగుతుందని. గ్రామీణ యువత మరింత ఉత్సాహంగా రాణిస్తూ ముందుకు ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని. మండలంలో 12 జట్లు పాల్గొంటాయని. ఇందులో గెలిచిన మొదటి విజేతకు 50 వేలు, రన్నరప్ విజేతకు 25 వేలు ఇవ్వడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాగరాజు సర్పంచులు బొజ్జ మల్లేశం అరవింద్ రావు వెంకటేష్ గౌడ్ , స్వామి దాస్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ నాయకులు రాఘవరెడ్డి వంశీ కృష్ణారావు జిన్నా అనిల్ కోలా శ్రీనివాస్ శివతేజ రావు. తీగల వెంకన్న భూమిరెడ్డి ఉప సర్పంచులు తిక్కల నవీన్గ్రామశాఖ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ముదిరాజ్ మండల సంఘం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, పేదల విద్య కోసం 1948 సంవత్సరంలో పాఠశాలలు నెలకొల్పి విద్యను అందించిన మహనీయుడు అన్నారు, విద్య ద్వారానే వివేకం లభిస్తుందని చెప్పిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు, జ్యోతిరావు పూలే మహారాష్ట్రల్లో పుట్టినప్పటికీ దేశవ్యాప్తంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారన్నారు, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎన్నారై మోతే బాబు, మోతే రాములు, నాయకులు నారాయణ, జీడి వెంకటేష్ , ఉప్పల శ్రీనివాస్ ,పిట్టల బాబు, ముదిరాజ్ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుంది

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మీనరసింహారావు

**చందుర్తి, ఏప్రిల్ 11: ప్రభాతవార్త** క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. చందుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంటును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని అకుంఠిత దీక్షతో నిరంతరం సాధన చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీ మాజీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు చిలుక అంజిబాబు,డప్పుల అశోక్, తిప్పని శ్రీనివాస్, చిలుక పెంటయ్య, బైరగోని రమేష్, ఈర్లపల్లి రాజు, ఎండి సమీర్, కొక్కుల నరేష్, పోతరాజు నగేష్ దుమ్మ ఆనంద్, కొండ లక్ష్మణ్, ఎండి, ఇస్మాయిల్ గంగ నర్సయ్య,, ఎల్లయ్య, కిషన్, సుధాకర్,శ్రావణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నాలుగవ అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఐసిడిఎస్, అంగన్వాడీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంటి సంధ్య పోషణ్ పక్వాడ్ పై గర్భిణీలకు,బాలింతలకు అవగాహన కల్పించారు, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోమన్నారు, వేసవిలో ఎండ దెబ్బ తగలకుండా గర్భిణీలు,



బాలింతలు , చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శారద, ఆరోగ్య లక్ష్మి కమిటీ, సభ్యులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# మహనీయులను అర్థం చేసుకుంటేనే చరిత్ర సృష్టిస్తాం...

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**రామగిరి ప్రభాతవార్త:**
అట్టడుగు వర్గాల కోసం ఆనాడే ఆలోచన చేసిన మహనీయులను అర్థం చేసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహనీయుల మాసోత్స వాల్లో బాగంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి దీక్షాపరులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చూడకపోయినా చిన్నప్పటి నుంచే న్యాయబద్దంగా సమాజం కోసం భవిష్యత్ కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. 1988లో తనకు అవమానం అంటే అర్థం అయిందని, దౌర్జన్యం, గుండాయిజం అంటే మంథనిలోని క్రీడామైదానంలో చూశానని తెలిపారు. ఎక్కడి నుంచే క్రికెట్ చూసేందుకు వచ్చి గ్రౌండ్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని మంథనికి చెందిన మరో వ్యక్తి మధ్యలో ఆపి కొడుతుంటే చూసి ఇంత అన్యాయమా అని బాధలో ఆలోచన చేసి అవమానం బానిసత్వాన్ని రూపుమాపేందుకు నియోజకవర్గంలో యుద్దం మొదలుపెట్టానని అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే, డా బీఆర్ అంబేద్కర్‌ల గురించి 2011లో శంకర్‌లాల్ ద్వారా తెలుసుకుని అర్థం చేసుకుని ఆనాటి నుంచి ఇప్పటి వరకు వారి ఆశయాల కోసం పనిచేస్తున్ననని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాతనే మహనీయులను వాడుకుంటున్నరని మాట్లాడుకుంటున్నారని, కానీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2015లోనే జ్యోతిబా పూలే క్యాంస విగ్రహం



ఆవిష్కరణ చేశామని, రాష్ట్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఇక్కడే మొదటిదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి సంవత్సరం నుంచే మహనీయుల మాసమని ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. ఏ కులాలకు వ్యతిరేకం కాదని, మహాత్మపూలే, అంబేద్కర్‌లాంటి మహనీయుల పోరాటానికి అగ్రవర్ణాలే బ్యాక్ గ్రౌండ్‌గా నిలిచారని, పోరాటం చేసే ప్రతి వ్యక్తికి బ్యాక్ గ్రౌండ్ ఉండి ముందుకు నడిపిచ్చిన వాళ్లు అగ్రవర్ణాలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు శంకేసిరవీందర్, తాటికొండ శంకర్, మేదర బోయిన కుమార్ యాదవ్, కాపుర బోయిన భాస్కర్ సర్పంచ్ లు పల్లె ప్రతిమ పివి రావు, మంతెన చంటి, అత్తే చంద్రమోళి, పోలు దాసరి వనిత సాయికుమార్, కనవేణ స్వప్న శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, మేకల సంపత్ యాదవ్, గాజుల ప్రసాద్, దేవ శ్రీనివాస్, అల్లం తిరుపతి, చేలుకల జవహర్, అసం తిరుపతి, గద్దల శంకర్ ,దామెర శ్రీనివాస్, ఈసంపెల్లి రమేష్, సైన్ల సత్యనారాయణ, సైన్ల తిరుపతి, బొంకూరి పోచం, గుర్రం లక్షి మల్లు, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టే భూమయ్య, చిందం తిరుపతి, వెంకటేష్, వేగోళపు మల్లయ్య గౌడ్, యాకూబ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పునాదులు వేసిన మహాత్మ జ్యోతి రావు పూలే

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:** సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పూలే పునాదులు వేశారని పలువురు నాయకులు అన్నారు. శనివారం ముత్తారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి రావు పూలే చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, కుల రహిత సమాజం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. వెనుకబడిన వర్గాలకు విద్యను అందించడమే కాకుండా వారి సామాజిక అభివృద్ధికి ఆయన గొప్ప సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పప్పు చంద్రమోళి, వార్డు మెంబర్ పింగళి మోనిక సురేందర్, నాయకులు పింగళి యుగంధర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు గట్టు రమేష్, చొప్పరి శివరాజం, బండి రవి పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో ఉపాధి హామీని కాపాడుకుందాం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**
మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో ఉపాధి హామీని కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. శనివారం పూలే జయంతిని పురస్కరించుకొని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల మధ్యన జ్యోతిబాపూలే జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా స్త్రీ జాతి విముక్తి కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప ఉద్యమకారుడు అని అన్నారు ఆర్థిక సమానత్వం కోసం తన తుది శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప మహానీయుడని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆయన ఆశయాలకు భిన్నంగా దేశంలో కులం మతం ప్రాంతం పేరుతో వైశ్యామ్యాలు సృష్టిస్తూ ప్రజల మధ్యన అనైక్యతను సృష్టిస్తుందని విమర్శించారు గ్రామీణ పేదలకు ఆసరగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జి రాంజీ పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు జి రాంజీ పథకం రావడం వల్ల గ్రామంలో



కూలీలు ఉపాధి హామీ కూలీలు పనుల పట్ల శ్రద్ధ చూపడం లేదని పనులకు రావటం లేదని వేరే ఇతర పనులకు వెళుతున్నారని అన్నారు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి మొత్తం పథకాన్ని రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా ఆయన పూర్తితో గ్రామీణ పేదలంతా ఐక్యమై ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, బాబు రవి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వేసవి తాపాన్ని తీర్చేందుకు ఓడేడు బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

### గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత

**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే ఓడేడు బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత తెలిపారు. శనివారం ముత్తారం ఓడేడు గ్రామ బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందని, ఈ నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని



సూచించారు. నిత్యం వివిధ పరిసరాల గ్రామాల నుండి ఓడేడు మీదుగా వెళ్లే ప్రయాణికులకు, స్థానిక గ్రామసులకు వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆమె పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోతుపెద్ది కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డు మెంబర్లు నరెడ్ల రమేష్, దాసరి దామోదర్, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## గ్రామల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్



**రామగిరి ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధికి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలం లొంకా కేసారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన రూ.10 లక్షల తో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్ తో కలిసి ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టి.పి.సి.సి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాలతో నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు ముందుకు వెళ్తున్నాయని ముఖ్యంగాకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉందని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ ను గ్రామ సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ రంగు వనిత రాజబాబు, వార్డ్ మెంబర్స్ ఇరుగురాల నగేష్, ప్రణీత్ , నమని సారయ్య, ఎండి సుభాన్.మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, రామగిరి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథని డిపో ఎడిసి ఆరోపణలు అవాస్తవం

### డిఎం శ్రావణ్ కుమార్

**మంథని ప్రభాతవార్త:**



మంథని ఆర్టీసీ డిపోలో పని చేసే ఏడిసి నారాయణ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారణం అని మంథని డిఎం శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో ఖండించారు. మంథని డిపోలో బ్యాకప్ సూపర్వైజర్ సదానందం తన విధులు తాను సక్రమంగా నిర్వహిస్తున్నాడని ఎలాంటి అవకతవకలకు పాల్పడడం లేదని ఆయన పేర్కొన్నారు. డిపోలో క్యాష్ కౌంటింగ్ మిషన్ రెండు సంవత్సరాల క్రితమే చెడిపోయిందని అదేవిధంగా ప్రింటర్లు అన్నీ పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. డిపోలో ఏ వస్తువులు డ్యామేజ్ చేయలేదని డిపోలో కంప్యూటర్లు ప్రింటర్ల నిర్వహణ సిస్టం సూపర్వైజర్ రోజు పర్యవేక్షిస్తాడని సిబ్బందికి ఇచ్చే ఛార్జ్ షీట్ల విషయంలో కూడా ఎవరైనా తప్పు చేసిన వారికి మాత్రమే సంస్థపరమైన పనిష్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో ఎవరి ప్రమేయం ఉండదని డిపోలో డిపో మేనేజర్ పేరు చెప్పి డబ్బులు వసూలు చేసినట్టు ఎవరు ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని డిపోలో ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఏ డి సి నారాయణ తమ పైన పత్రికలలో చేసిన ఆరోపణలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు .ఈ సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

## మల్లెపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**మంథని రూరల్ ప్రభాతవార్త:**మంథని మండలం మల్లెపల్లి గ్రామంలో శనివారం వసుమతి రెనే ఆసుపత్రి వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ప్రారంభించారు . ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల గ్రామం లో సామాజిక సంస్కర్త, విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలురు నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమార స్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే (1827-1890) భారతదేశ చరిత్ర లో సామాజిక సంస్కర్త, విప్లవకారుడు మరియు గొప్ప ఆలోచనాపరుడనీ అన్నారు.వెనుకబడిన వర్గాల, దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్ర లో చిర స్థాయి గా నిలుస్తుందనీవిద్య ద్వారానే అజ్ఞానం, పేదరికం తొలగిపోతాయని ఆయన బలంగా నమ్మారు. 1848లో పూణేలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. తన భార్య సావిత్రీబాయికి స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. వారిద్దరూ కలిసి అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం పూలే "సత్యశోధక సమాజ్" (సత్యాన్ని అన్వేషించే



మండలి)ను స్థాపించారు. మూఢనమ్మకాలను వీడి, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు.సమాజానికి ఆయన చేసిన నిరుపమాన సేవలకు గుర్తింపుగా 1888లో విఠల్‌రావు కృష్ణాజీ వందేకర్ ఆయనకు "మహాత్మ" అనే బిరుదును ప్రదానం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పూలేను తన "గురువు"గా భావించేవారు. అఖిల భారత యాదవ మహాసభ యువజన కార్యదర్శి ఎలుక రాజు, బీసీసెల్ మండల అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు చీపెల్లి శంకరయ్య, సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, కందికట్ల అమృత, రాజేష్,నస్పూరి మల్లేష్,కమిటీ సభ్యులు మంతెన లక్ష్మణ్,దేవి రవీందర్, రెడ్డి మల్ల తిరుపతి, వడ్కాపురం రవి, గౌరీ చిరంజీవి,దొనకొండ శంకర్,పాక రవీందర్, దుటా శ్రీనివాస్, బెంబడి నరేష్, అరెల్లి మహేష్, కుమారస్వామి, శ్రీనివాస్,తిరుపతి, రాజన్న,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమ సమాజాన్నీ స్థాపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , సమాజంలో ప్రతి వ్యక్తికి విద్య అవసరమని అన్నారు. తన కుటుంబం నుండి సావిత్రిబాయి పూలేను అణగారిన వర్గాల ప్రజల కోసం ముఖ్యంగా మహిళల విద్య కోసం సమాజంలోకి పంపించడం జరిగిందన్నారు. విద్య వల్లనే ప్రస్తుతం విప్లవాత్మక మార్పులు వచ్చాయని వక్తలు మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైర్ వితరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

అకాల మరణం చెందిన తమ ప్రియ మిత్రుడు గరిగంటి అనిల్ జ్ఞాపకార్థం చాణక్య స్కూల్ పదవ తరగతి 201718 బ్యాచ్ మిత్రులు అభినంద నీయమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.రాఘవపట్నం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేసి తమ స్నేహితుడి జ్ఞాపకాన్ని నిలబెట్టారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ, అనిల్ ఎప్పుడూ సేవా భావంతో ఉండేవాడని, అతని జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. అతను శారీరకంగా లేకపోయినా, తన సేవా భావం ద్వారా ఎప్పటికీ తమ గుండెల్లో నిలిచే ఉంటాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్నేహితులను స్థానిక సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్నేహితుడి జ్ఞాపకార్థం యువత ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. పాఠశాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, సుమిత్ర ,ఉపాధ్యాయ బృందం, గరిగంటి తిరుపతి కుటుంబ సభ్యులు,ఉప సర్పంచ్ సిరవేణి రవి, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి, రాజిరెడ్డి, అంజయ్య,2017-18 బ్యాచ్ మిత్రులు,గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్నేహితులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు రూ.1.40 లక్షల విలువగల చెక్కులను గ్రామ సర్పంచ్ పందిరి అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఇట్టి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రషీద్, గ్రామ మాజీ సర్పంచులు జంగిలి ప్రభాకర్, గంధం గంగయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో రిచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త:



కరీంనగర్ కు చెందిన అపోలో రీచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని న్యూ టీటీడీ కళ్యాణమండపంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆస్పత్రి నిర్వాహకులైన డా. నాగ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో ఆస్పత్రికి చెందిన వైద్యులు సుమారు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు అందించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో వైద్యులు క్రిష్ణ చైతన్య, అన్నం హరికృష్ణ,బీరవెల్లి రాజేష్, పానుగంటి వివేక్, చంద్రశేఖర్, చీఫ్ టెక్నాలజిస్ట్ రేణికుంట సంతోష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్లలో కారం కొట్టి మహిళ మెడలోని గొలుసు చోరీ

వీర్నపల్లి /ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11,ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలం బంజేరు గ్రామానికి చెందిన గుగులోత్ హంస ఉదయం ఇంటి పనులు చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కళ్ళలో కారం కొట్టి మెడలో వున్నా గొలుసును చోరీ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముగ్గురు నిందుతులను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోనీ తెలంగాణ మోడల్ స్కూల్ లో, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి ఆద్వర్యం లో ఫూలే చిత్రపటానికి , గ్రామపంచాయతీ వద్దగల పూలే విగ్రహానికి కోమల్ల జలందర్ ఆద్వర్యం లో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం ఫూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, వార్డ్ సభ్యులు ఐతరవేణి మధు, కళ్యాణ్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, గంగాధర మధుసూదన్, సందవేణి సతీష్, చాడ నాగరాజ్, కత్తెర్ల హరీష్, చెవులమద్ది గంగాధర్, ముదిరాజ్ సంఘ సభ్యులు ఇతరవేణి రాకేష్, బోండ్ల జలంధర్, బసవేణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సామాజిక ఉద్యమాలు ఆదర్శనీయమని కొని ఆడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీకాంత్ కుమార్, న్యాయవాదులు కీర్తి, రాజేష్, వినోద్ కుమార్,శరత్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యం

**రామగిరి ప్రభాతవార్త:**బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యం అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ గుండారం సర్పంచ్ జంగిలిపోచాలు అన్నారు. శనివారం రోజున పెద్దపల్లిమంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ క్రాస్ రోడ్డు (గుండారం) వద్ద తాజ్ !! ఫ్రెండ్స్ యజమానులు కామెర శంకర్, జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి దప్పిక సమయంలో ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. ప్రధాన రహదారిపై పెట్టడం వల్ల బాటసారిలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు బొడ్డు రవి, దామెర దేవయ్య, మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య, సింగరేణి సంస్థ ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య, చల్లగొండ సంతోష్, గడ్డం శ్రీనివాస్, బొజ్జ సతీష్, గొల్లపల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

*కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి జన సమీకరణ
*లక్ష మంది జనాల తరలింపు సన్నహాలు
*ఐదు సభ ప్రాంతాలు పరిశీలన
*కెసీఆర్, కెటీఆర్ సమక్షంలో జీవన్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరిక
*మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కీలక పదవి ఇచ్చే అవకాశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలలో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నహాలు చేస్తుంది.మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం జగిత్యాలలోనీ జీవన్ రెడ్డి నిమసానికి చేరుకొని బి ఆర్ఎస్ పార్టీలో చేరాలని ఆహ్వానించాడు. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుక్రవారం ఎర్రబెల్లిలోని ఫామ్ హౌస్ కి వెళ్లి మాజీ సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరడంతో పాటు పలు విషయాలపై చర్చించి జగిత్యాలలో ఈనెల 20న భారీ బహిరంగ సభ పెట్టాలని తెలిపాడు.దీంతో మాజీ సీఎం కేసీఆర్‌ఈనెల 20 బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సభ



ఇన్చార్జిగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎల రమణ దావ వసంత సురేష్ తుల ఉమాను ఇన్చార్జిలుగా నియమించారు. దీంతో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు దావసంత సురేష్ జగిత్యాల ఐదు ప్రాంతాలలో పరిశీలించారు మొదట గొల్లపల్లి రోడ్డు వివేకానంద స్టేడియం ధర్మపురి రోడ్డులోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంతం మోతే గ్రామ సమీపంలోని వ్యవసాయ భూములలో ధరూర్ లోనే గీత విద్యాలయ గ్రౌండ్ జగిత్యాల మండలం లక్ష ్యంపూర్ వ్యవసాయ భూములలో బహిరంగ సభకు స్థలాలను పరిశీలించారు. ఈ సభకు లక్ష మందిని తరలించాలని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి జనాలను తరలించాలని సన్న హాలు చేస్తున్నారు. ఉమ్మడి మూడు జిల్లాల ఒక్కొక్క నియోజకవర్గాల నుండి 5000 మందిని జన సమీకరణ చేయాలని అలాగే జగిత్యాల కోరుట్ల ధర్మపురి నియోజకవర్గాల నుండి పదివేల చొప్పున జన సమీకరణ చేయాలని సన్న హాలు చేస్తున్నారు. ఈ బహిరంగ సభ మాజీ సీఎం కేసీఆర్ చాపర్ రానున్నారు కెసిఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో పాటు అభిమానులు కార్యకర్తలు తటస్తులు బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ బహిరంగ సభకు జన సమీకరణ పర్యవేక్షించేది మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లకు బాధ్యతలు అప్పగించారు. ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ నిర్వహించాల్సి ఉండగా దానికంటే ముందే భారీ ఎత్తున జగిత్యాలలో బహిరంగ సభ ఏర్పాటు చేసి జీవన్ రెడ్డి చేరిక కోసం ఈ సభను నిర్వహించడంతో రాష్ట్రంలో ఈ బహిరంగ సభ కీలకంగా మారనుంది. ఈ సంభాలోనే మాజీ మంత్రి జీవన్ రెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ కీలక పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు

# శరవేగంగా అన్నదాన సత్రం నిర్మాణం పనులు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పనులను పరిశీలించిన కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణం పనులను శరవేగంగా చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్అండ్‌బి సిఈ రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధి కారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఈఈ నరసింహాచారి, డిఈ శాంతయ్య, ఆలయ ఇన్‌ఛార్జి ఈవో అంజనా రెడ్డి, డిఈ రఘునందన్, తహశీ ల్దార్ జయంత్ కుమార్ తదితరులున్నారు.

# నేరాల నియంత్రణే లక్ష్యం

-పెద్దపల్లి-సాగర్ రోడ్డులో పోలీసుల మెరుపు
-తనిఖీలు75 వాహనాలు సీజ్
-ఏసీపీ జి. కృష్ణ ఆధ్వర్యంలో భారీ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు శనివారం తెల్లవారుజామున సాగర్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో భారీ 'కార్డెన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ నేతృత్వంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, భారీ ఎత్తున బలగాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. సాగర్ రోడ్డులోని ప్రతి గల్లీని దిగ్బంధించి, అనుమానాస్పదంగా ఉన్న ఇళ్లను, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ ఆపరేషన్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, మరియు ఒక ట్రాలీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహన యజమానులు సరైన పత్రాలు చూపిస్తేనే వాటిని తిరిగి అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం ఏసీపీ జి. కృష్ణ



మాట్లాడుతూ.. నేరాల నియంత్రణే లక్ష్యం పోలీసు శాఖ పని చేస్తోందని అన్నారు. పట్టణంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడానికి, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడానికి ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి కిరాయికి ఉంటున్న వారి వివరాలను తప్పనిసరిగా సేకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ సోదాల్లో సీఐలు కె. ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ఎస్సైలు జె. లక్ష్మణరావు, బి. మల్లేష్, నరేష్, శ్రీధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణనను కచ్చితంగా పూర్తి చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సుల్తానాబాద్ పురపాలక సంఘంలో కొనసాగుతున్న జనగణన ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పట్టణంలోని ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమయానికి సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ చైర్మన్ బిడుదు రాధాకృష్ణ, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ మట్టి రవాణా..

▶నిబంధనలకు తూట్లు ..
▶ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి,మొరం తవ్వకాలు చేపడుతున్నారు.గ్రామంలో ఉన్న చెరువులను, కుంటలను అడ్డాగా చేసుకుని కొందరు వ్యక్తులు యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని రాములకుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టారు.ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో జెసిబి పెట్టి ట్రాక్టర్ ల తో యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు.కొందరు వ్యక్తులు అక్రమ మట్టి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.అక్రమ మట్టి దందా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకొని అక్రమ మట్టి తవ్వకలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

# 20 ఏళ్ల సమస్యకు పరిష్కారం..!

-రోడ్డంత మురుగునీరు ..ఇబ్బంది పడ్డ స్థానికులు
-ఎట్టకేలకు మురుగు కాలువ నిర్మాణం
-ఇచ్చిన మాట నిలుపుకున్న ఉపసర్పంచ్
-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



20 ఏళ్లుగా రోడంత మురునీరు ప్రవహించడంతో ముక్కు,నోరు మూసుకొని రోడ్ వెంట ప్రయాణం చేసిన స్థానికులు పడ్డ కష్టాలకు విముక్తి లభించింది. ఆ రోడ్డు వెంట చుక్క మురుగునీరు రాకుండా ఉండేందుకు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను ఉపసర్పంచ్ నిలబెట్టుకొని, వారితో శభాష్ అనిపించుకున్నాడు.రూ.10 లక్షల వ్యయంతో శాశ్వతంగా మురుగు నీరు ప్రవహించేలా మురికి కాలువ నిర్మాణం శ్రీకారం చుట్టడమే కాకుండా, శరవేగంతో పనులను చివరి దశకు తీసుకువచ్చాడు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ ఉపసర్పంచ్ లంబరాజు ఎన్నికల్లో తనను గెలిపిస్తే, శాశ్వతంగా మురుగునీరు ప్రవహించకుండా పనులు చేపడతానని హామీ ఇచ్చాడు. తాను గెలుపొందిన వెంటనే ఉపాధి హామీ నిధుల ద్వారా రూ. 10 లక్షల తో గ్రామ బస్టాండ్ సమీపం నుండి ఊర చెరువు దగ్గరకు మురుగు కాలువ నిర్మాణం పనులు చేపట్టాడు. పనులు పూర్తయితే ఈ రోడ్ వెళ్లే వాహనదారులకు, స్థానికులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఏలుగా ఇబ్బంది పడ్డ స్థానికలు సమస్య పరిష్కారం కావడంతో ఉపసర్పంచ్ లంబరాజు కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలుపుకున్నా

-లంబరాజు, ఉపసర్పంచ్ నిజామాబాద్



ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవడం సంతోషంగా ఉంది. ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల తో పనులు చేపట్టి, పూర్తికావస్తున్నాయి.ఏండ్ల మురుగు నీటికి శాశ్వత పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కృషితో కాలువ నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగింది.

# .. ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు......

**తిమ్మాపూర్,ప్రభాత వార్త :**

ఈ దేశంలో కులరహిత సమాజం కోసం పోరాటం చేయడమే మనం మహాత్మ జ్యోతిరావు పూలే కు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ అన్నారు. శనివారం పోరండ్ల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న కుల అసమానతలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాటం చేసినటువంటి మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే. ఈ సామాజిక అసమానత పోవాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ లు ఉన్నత చదువులు చదివి సమసమాజ స్థాపన కోసం పోరాటం చేయాలని, పూలే చెప్పాడు. బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజానీకాన్ని చైతన్య పరుస్తూ ప్రత్యామ్నాయ సంస్కృతిని అందించిన మహాత్ముడూ ఆయన అని కొనియాడారు.. సత్యశోధక సంస్థల స్థాపించి యువకులందర్నీ చైతన్యం చేసి కుల అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని దారి చూపిన వేగుచుక్క మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు మరియు మహిళలకు చదువు నిషేధం ఉన్న రోజుల్లో తను స్కూల్ పెట్టి చదువు నేర్పించాడు తన భార్యకు చదువు నేర్పించి దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించినాడు. సమసమాజాం కోసం బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా " గులాంగిరి" అనే పుస్తకాన్ని రాసి బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచాడు. ఆయన స్ఫూర్తితో ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల అసమానతులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాట నిర్వహించడమే మనం మహాత్మ జ్యోతిరావు పూలే కు అర్పిస్తున్న నిజమైన నివాళి అని అన్నారు... ఈ కార్యక్రమంలో పోరండ్ల గ్రామ సర్పంచ్ ఆసోద శ్రీనివాస్ ,ఉపసర్పంచ్ నీలం ఓదెలు , హమాలి సంఘం నాయకులు బొజ్జ ఐలయ్య, బొజ్జ ఎల్లయ్య, బొజ్జకుమార్ పిల్లి నరసయ్య ,నీలం ఓదేలు స్వామి గొల్ల విశ్వేశ్, సదిరే సంపత్ ,కొమురయ్య, అజయ్ ,ఆరెల్లి మహేందర్ , చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## నవోదయలో 4వ ర్యాంకు సాధించిన హరిణి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ఇటీవల జరిగిన నవోదయ గురుకుల పాఠశాల ఎంట్రన్స్ పరీక్షలో హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పిండి హరిణి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం గుడిపాటి సవిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికి హరిణి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఎంట్రన్స్ లో 95 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం పొందింది. హరిణి ర్యాంకు పొందడం పట్ల గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి స్వప్న, ఉపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి లు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తపెల్లి పల్లె దవాఖానలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్ కు వినతి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపెల్లిలో గల పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దేశిని సదానందం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.డాక్టర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయని డాక్టర్ గత నాలుగు నెలల నుండి రావడంలేదని ఏఎన్ఎం పోస్టు చాలా సంవత్సరాలుగా ఖాళీగా ఉందని ఏరియా ప్రాతిపదికన ఆశ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉందని ఈ పోస్టులు అన్ని ఖాళీగా ఉన్నందున ప్రజలకు వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు

**కారేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

సింగరేణి మండలం గిద్దవారిగూడెంలో శనివారం కాంగ్రెస్ బొబ్బల ఉపేందర్ మాధవి ల రెండవ కూతురు ప్రియాంక వివాహం జరుగగా నాయకులు వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ బానోత్ దేవల నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య హాజరై పెళ్లికూతురుని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గిద్ద వారి గూడెం సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు మహిళా నాయకురాలు వీసాల ఛాయాదేవి మాజీ సర్పంచ్ కృష్ణ సొసైటీ మాజీ డైరెక్టర్లు దేగల ఉపేందర్ అడపా పుల్లారావు గిరిజన సంఘం నాయకుడు అజ్మీర వీరన్న గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## అణగారిన వర్గాల ఆశాకిరణం జ్యోతి రావు పూలె

### ఉల్లంపల్లి లో ఘనంగా జయంతి వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావ్ ఫూలే 199 వ జయంతి ఉత్సవాలు శనివారం రోజున ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాన్ని ఉల్లంపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావ్ పూలె సేవలను స్మరించుకుంటూ, ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య ప్రోత్సాహానికి చేసిన కృషిని వివరించారు. కుల వివక్ష నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఈ క్రమంలో సావిత్రిబాయి ఫూలే సేవలను కూడా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, ఉల్లంపల్లి గ్రామం మహాత్మా జ్యోతిరావ్ ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలతో ప్రత్యేక గుర్తింపును పొందిందని తెలిపారు.అలాగే మండల తహసీల్దార్ ఎం రమేష్ మాట్లాడుతూ, చిగురుమామిడి మండలంలో ఉల్లంపల్లి గ్రామం పేరు వినగానే మహాత్మా జ్యోతిరావ్ ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలు గుర్తుకు వస్తాయని కొనియాడారు. ఇంత గొప్ప మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసిన సుధగోని శ్రీనివాస్ దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఎంతో చొరవ తీసుకొని మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్ ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసారు. అలాగే మాజీ జెడ్పిటీసీ గీకురు రవీందర్ ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మార్క రాజు కుమార్ గౌడ్, బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ మోనిక, లంబాడిపల్లి గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉల్లంపల్లి గ్రామ ఉపసర్పంచ్ కానవేని జితేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డ్ సభ్యులు కొత్త మధు, సుధగోని ఇందిర, కోల రజిత, కోల స్వరూప, ప్రధానోపాధ్యాయులు సాదిక్ మాసరదు అలీ, గ్రామశాఖ అధ్యక్షులు కానవేని శివకుమార్, బడుకొలు దేవేందర్, నాంపల్లి తిరుపతి, చీమూర్తి ఎల్లయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## భలే మజా..ఐస్ ఆపిల్స్

### ఎండ తీవ్రతకు వేడిని తగ్గించే చల్లటి ముంజలు. వేసవి తాపానికి ఉపశమనం. ఆరోగ్య ప్రయోజనాలు చాలా మేలు..ఈ ముంజలు.

**ఏన్కూరు,ఏప్రిల్ 11, ప్రభాత వార్త :**

ముంజులు వీటిని ఐస్ ఆపిల్ అని కూడా అంటారు.ఇది వేసవి కాలములో లభించే ఒక పండు..దీనిని వేసవి సూపర్ ఫుడ్ అని కూడా అంటారు.ఈ తా టి ముంజలు బయట నుండి కొబ్బరిలా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనం కారంగా ఉంటాయి.తాటి ముంజలు వేసవిలో దొరి కే అత్యంత ఆరోగ్యకరమైనవి.చలువ చేసేతా టి ముంజలు.వీటిలో నీటి శా తం ఎక్కువ..విటమిన్లు తాటి ముంజలో పుష్కలంగా లభిస్తాయి.(ఏ.బి.సి) మరియు ఖనిజాలు..కాల్షియం..పొటాషియం. .జింకు..సమృద్ధిగా కలిగి ఉం టాయి.ఇవి చిన్నపిల్లల నుంచి మొదలు కుంటే..పెద్దవారి వరకు శరీరానికి చ ల్లదనాన్ని..శక్తిని అందిస్తాయి.డిహైడ్రేషన్ ను త గ్గిచడం నుండి ఉపశమనం కలిగించడంలో ఇవి సహాయ పడతాయి.తాటి ముంజల సీజన్ వచ్చేసింది.స మ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు..తెల్లటి తాటి ముంజలు..ముత్యపు చిప్పలా మెరిసిపోతూ నోరూరిస్తాయి.చూడడానికి జెల్లీలా..పట్టుకుంటే జారిపోయేం త మృదువుగా ఉంటాయి.తీయగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే.. వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది.ఎండా కాలంలో స్వచ్ఛమైన పండు ఏ దైనా ఉందా అంటే..తాటి ముంజలే..అని అంటుంటారు.తాటి ముంజలకు అంతర్జాతీయంగానూ పేరు ఉంది.ఐస్ ఆపిల్స్ గా పిలుస్తారు.తాటి ముంజల తో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..తాటికల్లు తెలియని వారు ఉండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నా రు.ఇదో రకరకాల క్యాన్సర్ వ్యాధులకు కూడా ప్రయోజనం ఉందని వైద్యులు తెలిపారు.తాటికల్లులో ఖనిజ లవణాలు..విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి.ఇ వన్నీ శరీరానికి రోగనిరోధిక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛ మైన తాటికల్లు తాగితే..ఆరోగ్యానికి ఎంతో మేలు అని పెద్దలు చెబుతుంటారు.తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజలు సీజన్ వచ్చేసింది.సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు..తెల్ల తెల్లని తాటి ముం జలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి.నిజం చెప్పా లంటే కల్తీ లేనివి..స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే..అది తాటి ముం జలే అని చెప్పొచ్చు.అందుకే తాటి ముంజలకు అంతర్జాతీయంగాను పేరు ఉంది.ఐస్ ఆపిల్స్ గా పిలుస్తారు.తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజ నాలు ఎన్నో..తాటి ముంజల్లో విటమిన్స్ ఏ..విటమిన్ కే..వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా ఢీ హైడ్రేషన్ గు రవుతుంది.అలాంటి పరిస్థితుల్లో తాటి ముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మా రుస్తాయి.డీహైడ్రేషన్..హిట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షి ంచుకోవడానికి తాటిముంజలను తినాలని నిపుణులు చెబుతు న్నారు.దీనిని తినడం వలన శరీరం చల్లబడుతుంది..మీరోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.స్థూల కా యంతో బాధపడేవారు తాటి ముంజలను తినాలి.ఈ పండులో క్యాలరీ కం టెంట్ చాలా తక్కువ.తాటిముంజలు తినడం వలన ఎక్కువసేపు ఆకలి వే యదు..ఎందుకంటే అందులో నీరు ఎక్కువగా ఉంటుంది.పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావంతంగా పనిచేస్తాయి..పొట్టను చల్లబరచడంలో చా లా మేలు చేస్తుంది.ఇది జీర్ణ ఎంజైములను పెంచడం ద్వారా ఎసిడిటీ సమ స్యను దూరం చేయడంలో సహాయపడుతుంది.వేసవిలో తాటి ముంజలు శరీరానికి కావలసిన చక్కెర..ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్స్ బి..ఐరన్..కాల్షియం శరీరానికి చా లా అవసరం.దాంతో రక్తపోటు అదుపులో ఉండి..గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి.తాటి ముంజలు తినడం వలన చెడు కొలెస్ట్రాల్ పోయి..మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెందుతా యి..వేసవిలో అలా కాసేపు బయటకు వెళ్లేస్తేనే అలిసి పోతాం కదా! అంతే కాదు..విపరీతమైన చెమట కూడా పట్టేస్తుంది.ఫలితంగా శరీరం అధిక మొ త్తంలో నీటిని కోల్పోతుంది.ఈ క్రమములో శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించి..అలసట నుంచి ఉపశమనం పొందడానికి సులువైన మార్గం తాటి ముంజలను తినడం.పొట్టు తీయకుండా తినాలి. చాలామంది ముంజల పైన పొట్టు లాగా ఉండే పై పొర తీసేసి తింటారు.కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి.అనారోగ్యంతో బాధపడు తున్న వారికి అవి చాలా అవసరం.అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది.కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరో గ్యానికి మంచిది.



# అఖిల భారత కిసాన్ సభ 90 ఏళ్ల ప్రయాణం..

## చైతన్యం, పోరాటం, త్యాగాల సుదీర్ఘ చరిత్ర..

## రైతు సంఘం నాయకులు చెల్పూరి రాము,

ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పురి రాము శనివారం ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న రాము మాట్లాడుతూ ఏప్రిల్ 11, 2026. భారతీయ రైతాంగ చరిత్రలో ఇదొక సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని, దేశంలోని రైతులను ఒకే తాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న 'అఖిల భారత కిసాన్ సభ' (తి.రేలీ) నేటితో 90 వసంతాలను పూర్తి చేసుకుంటోందన్నారు. 1936లో లక్నో వీధుల్లో చిన్న మొలకగా ప్రారంభమైన ఈ సంస్థ, నేడు కోట్లాది మంది రైతుల గొంతుకగా మారి మహా వృక్షంలా విస్తరించిందని, ఈ సందర్భంగా కిసాన్ సభ పుట్టుకకు దారితీసిన పరిస్థితులు, దాని వీరోచిత పోరాటాలు, సామాజిక మార్పులో అది పోషించిన పాత్రను ఒకసారి గుర్తు చేసుకుందామన్నారు. కిసాన్ సభ కేవలం ఒక సంఘం కాదు.. అది శతాబ్దాల అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన ఒక విస్ఫోటనం... 1757 ప్లాసీ యుద్ధం తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో పాగా వేయడంతోనే మన వ్యవసాయ రంగం పతనం ప్రారంభమైంది. బ్రిటిష్ వారు మన వస్త్ర పరిశ్రమను క్రూరంగా దెబ్బతీశారు. భారతీయ ఉత్పత్తులపై భారీ పన్నులు విధించి, ఇంగ్లాండ్ నుండి వచ్చే యంత్ర తయారీ వస్తువులకు ద్వారాలు తెరిచారు. ఫలితంగా కోట్లాది మంది చేతివృత్తుల వారు నిరుద్యోగులై తిరిగి వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వచ్చింది. మొఘల్ కాలంలో పంటలో మూడో వంతు మాత్రమే శిస్తు ఉండేది. కానీ బ్రిటిష్ వారు జమీందారీ వ్యవస్థను తెచ్చి దానిని రెట్టింపు చేశారు. 1895లో 61 శాతంగా ఉన్న శిస్తు, 1921 నాటికి 73 శాతానికి చేరింది. 1770లో బెంగాల్‌లో వచ్చిన కరువులో దాదాపు కోటి మంది చనిపోయారు. జనాల్ని ఆదుకోవాల్సిన బ్రిటిష్ ప్రభుత్వం శిస్తు వసూలును ఆపకపోగా, మరింత కఠినంగా వ్యవహరించింది. ఈ దుర్భర పరిస్థితులే రైతాంగంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆవేశాన్ని పెంచాయి. రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించడానికి ఒక వేదిక కావాలని వామపక్ష నాయకులు, సోషలిస్టులు నిర్ణయించారు. 1936 జనవరిలో మీరట్‌లో జరిగిన సమావేశం దీనికి బీజం వేసింది. చివరగా ఏప్రిల్ 11, 1936న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది. మొదటి అధ్యక్షుడు స్వామి సహజానంద సరస్వతి (బీహార్ రైతు నాయకుడు), ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.జి. రంగ (ఆంధ్రప్రదేశ్ నుండి). ఈ సదస్సులో నెహ్రూ వంటి నాయకులు హాజరయ్యారు. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, భూస్వామ్య వ్యవస్థను రద్దు చేయడమే తమ అంతిమ లక్ష్యమని కిసాన్ సభ ప్రకటించింది.

కిసాన్ సభ చరిత్ర అంతా త్యాగాలమయం. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ఈ సంస్థ నేతృత్వంలో జరిగిన కొన్ని కీలక పోరాటాలు ఇక్కడ ఉన్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం (19461951) ఇది ప్రపంచ రైతాంగ ఉద్యమాల్లోనే ఒక అద్భుతం. నిజాం నవాబు, అతని సాయుధ బలగాలైన రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచితంగా పోరాడారు. దాదాపు 3000 గ్రామాల్లో రైతుల రాజ్యం (గ్రామ స్వరాజ్యం) ఏర్పడింది. 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచారు అని అన్నారు. ఈ పోరాటంలో 4,000 మందికి పైగా అమరులయ్యారు. ఇది భారతదేశంలో భూసంస్కరణలకు ప్రధాన ప్రేరణగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో కారుపాకల వెంకటేశ్వర్లు. సప్పి శ్రీనివాస్, ఆరేలి ఓదేలు, సప్పి కొమరయ్య, సప్పి రాజయ్య, సప్పి రాములు, ఆరెల్లి కృష్ణ, మొగిలి పాక కుమారస్వామి, రాజమల్లు, సారయ్య, సప్పి కిరణ్, రాజు, తిరుపతి, సాగర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన దీరుడు,

## బాలికా విద్యకు పునాదులు వేసిన అగ్రగణ్యుడు "పూలే"...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

సంఘసంస్కర్త, విద్యా విప్లవ నాంది, కులరహిత సమాజ నిర్మాణానికి పోరాటం చేసిన నవభారత మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు స్థానిక జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశంలో ఉన్న అంటరానితనం నిర్మూలనకు, వితంతు పునర్వివాహలను ప్రోత్సాహిస్తూ, స్త్రీ విద్యకు పాటుపడిన గొప్ప సంఘసంస్కర్తలలో అగ్రగణ్యుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని అన్నారు. ఈ సందర్భంగా సహోపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి సత్యశోధక్ సమాజ్ ని నెలకొల్పి, బాలికల విద్య కోసం మహారాష్ట్రలోని పూణేలో మొదటిసారిగా పాఠశాలను ప్రారంభించారు. నేటి యువత ఆ మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొనిసామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని, పరిశోధన, ఆవిష్కరణ పట్ల పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని, వనజ, జ్యోతి, లక్ష్మి ్ర, పద్మ, శైలజ, త్రివేణి, వైశాలి, తిరుమల, స్వరూప, శ్రీనివాస్, ప్రభాకర్, సమ్మయ్య, ప్రకాష్, వరదరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఏప్రిల్ 19న, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష...

కమలాపూర్; ప్రభాత వార్త.

తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష 20262027 విద్యా సంవత్సరంనకు గాను ఏప్రిల్ 19, 2026 ఆదివారం తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ నందు నిర్వహించబడును. పరీక్ష వివరాలు: 6వ తరగతికి సంబంధించిన పరీక్ష ఉదయం 10:00 నుండి 12:00 వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి సంబంధించిన పరీక్ష మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 వరకు ఉంటుందని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ""Telanganams.cgg.govt.in"" వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. పరీక్షలో 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి, సమాధానములను ఓఎంఆర్ షీట్ పై గుర్తించవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు నీటి సీసా మినహా మరి ఇతర సామాగ్రిని పరీక్ష హాల్లోనికి తీసుకురావడానికి అనుమతించబడరు. నిర్ణీత సమయం కంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోనేలా చూసుకోగలరని ప్రిన్సిపాల్ అనిత సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ మొలుగు ప్రణీత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మకుంట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని పద్మశాలివాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం మున్సిపల్ కౌన్సిలర్ మొలుగు ప్రణీత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం తల్లికి పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న ఆహారాన్ని తీసుకోవాలని మీరు మీ పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.



## పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలి -- వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట రోడ్డులో మహాత్మా జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ సమాజంలో విద్య సమాన హక్కు అని, కులాలకు, మతాలకు అతీతంగా విద్య అందరికి అందివ్వాలని నినాదించిన మహనీయులు పూలే అని, అంబేద్కర్ లాంటి వారు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అనుగుణంగా పని చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థ మెరుగైన స్థాయిలో ఉందని, ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో, పూలే విద్యాలయాల్లో తీర్చిదిద్దుకుంటున్నాయని అన్నారు. పూలే విగ్రహ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించడానికి వారిలో చైతన్యం కలిగించిన మహనీయుడు పూలే అని, మానవ హక్కుల సాధన కోసం అణిచివేతకు గురవుతున్న జాతుల పక్షాన నిలబడి నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్లు, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్



సుహాసిని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పూలే కమిటీ అధ్యక్షులు చల్లూరి రఘు చారి, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, మారేపల్లి శ్రీనివాస్, రామ్ రాజేశ్వర్, అక్కినపల్లి శిరీష, సురేందర్, ప్రభాకర్, పలువురు కౌన్సిలర్లు, పూలే జయంతి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దుకై అందరం కలిసి పని చేద్దాం -- సబ్బని వెంకట్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

డంపింగ్ యార్డ్ రద్దుకై అందరం కలిసి పనిచేస్తేనే సాధ్యమవుతుందని సామాజికవేత్త, సాఫ్ట్ వేర్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కూటమి చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా 20వ రోజు సబ్బని వెంకట్ 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజల సంక్షేమాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అందుకు భిన్నంగా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ పరిశ్రమను అడ్డుకోవడంలో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, బాధ్యులైన నాయకులు తమ పాత్రను సక్రమంగా పోషించడం లేదని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, వైఫల్యం వల్లనే హుజురాబాద్ కు డంపింగ్ యార్డ్ వచ్చి పడిందన్నారు. ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఎంపి బండి సంజయ్ కుమార్, ఇంచార్జీ ప్రణవ్ బాబు, గత ఎమ్మెల్యే, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం వారందరూ కలిసికట్టుగా ఉద్యమం చేస్తే డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వం రద్దు చేసే పరిస్థితి వస్తుందన్నారు. తన లాంటి మామూలు వ్యక్తికి సిఎం రేవంత్ రెడ్డి తో డంపింగ్ యార్డ్ సమస్య చెప్పే అవకాశం లభించిందని, ఇంత పెద్ద నాయకులు సిఎం ను కలిసి ప్రజా వ్యతిరేక చర్యగా భావిస్తున్న డంపింగ్ యార్డ్ ను ఎందుకు రద్దు చేయించుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. అందరూ కలిసి సిఎం వద్దకు వెళ్లి హుజురాబాద్ సమస్యను వివరిస్తే ఇది సాధ్యమవుతుందని ఆయన అన్నారు. మనం చేసే నిరసన ప్రభుత్వానికి తెలిసే విధంగా ఉండాలని ఆయన అన్నారు. బాధ్యులైన ప్రజా ప్రతినిధులు పట్టించుకోనంత వరకు ప్రజా సమస్యలు పరిష్కారం కావని ఆయన అన్నారు. తన వంతు బాధ్యతగా డంపింగ్ యార్డ్ కోసం 24 గంటల దీక్ష చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పి. ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గుడిపాటి జైపాల్ రెడ్డి, ఎడ్ల విజయ్ కుమార్, చందుపట్ల జనార్ధన్, టి. వెంకట్రావు, కొలిపాక సమ్మయ్య, హనుమంతరావు, సందెల వెంకన్న, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి, దొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# సీతంపేట వద్ద ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్‌లో పూడిక తీత పనులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామం వద్ద ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్‌లో పూడిక తీత పనులను సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదయ్య శనివారం చేపట్టారు. కెనాల్‌లో పూడిక పేరుకుపోవడంతో వ్యవసాయ భూములకు పూర్తి స్థాయిలో నీరు అందడం లేదని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులతో సర్పంచ్ స్పందించారు. అధికారులతో మాట్లాడి జెసిబి, ట్రాక్టర్ సహాయంతో కెనాల్‌లో పేరుకు పోయిన పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంను తొలగింపజేశారు. సీతంపేట గ్రామం వద్ద కెనాల్‌లో సుమారు 2 కిలోమీటర్ల మేర పూడిక పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ కృష్ణవేణి సదయ్య తెలిపారు. కెనాల్‌లో పూడిక తీత పనులు చేపట్టడం పట్ల రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంపల్లిలో ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి

చలివేంద్రం ప్రారంభం




**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు.
అనంతరం వేసవి తీవ్రత దృష్ట్యా, ఎండలు ఎక్కువగా ఉండటంతో గ్రామ ప్రజల సౌకర్యార్థం భూలక్ష్మి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. బాటసారులు, స్థానిక ప్రజలు ఎండవేడి నుండి ఉపశమనం పొందేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నారోజు, రమేష్ వేల్పుల, మల్లేశ్వరి, శ్రీశైలం, మంతిని రాజేశ్వరి, సమ్మయ్య తదితరులున్నారు.

# యూత్ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మన్నాల రాహుల్ కుటుంబాన్ని శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఇటీవల రాహుల్ తండ్రి సాయిలు అకాల మరణం చెందాడు. సాయిలు చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మండల పార్టీ అధ్యక్షుడు శంఖేషి. రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మంథని కార్పొరేటర్ రాజు గౌడ్, గ్రామ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్, సందేవెన కుమార్,పానగంటి వీరేశం, దామెర.శ్రీనివాస్, కొవ్వూరి సురేష్, ముడుసు నర్సయ్య, బంద్ర శంకర్,రమేష్, మన్నాల సతీష్పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ పితామహుడు

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్



**మంథని ప్రభాతవార్త:**మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక విప్లవ పితామహుడు అని ఆయన చూపిన మార్గంలో అందరూ నడుచుకోవాలని మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఐలి ప్రసాద్ అన్నారు. శనివారం జ్యోతిబాపూలే జయంతిని పట్టణంలో గాంధీ చౌక్ లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా మహిళా విద్య సమానత్వ కోసం పోరాడిన మహానుభావుడు జ్యోతిబాపూలే అన్నారు. అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాటమే కాకుండా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన పూలే ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ జీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ఆకుల కిరణ్ యూత్ కాంగ్రెస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యాదవ సంఘం నాయకుడు పర్శవెన మోహన్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించి సేవా భావాన్ని చాటుకున్న మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండుటెండల్లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,గోదావరిఖని–మంథని ప్రధాన రహదారిపై గత ఐదు సంవత్సరాలుగా, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రయాణికులకు ఈసారి కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడంతో మంథని–కాళేశ్వరం మార్గంలో రోజూ వందలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన లావణ్య, వెంటనే స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం.సేవలో ముందుండే నాయకత్వంప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో లావణ్య ఎప్పుడూ ముందుంటారని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ఎండల తీవ్రత మధ్య దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ ప్రయత్నం, ఆమె ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది.

**ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సును విజయవంతం చేయండి**

రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య.

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామం లోని ప్రసన్న గార్డెన్ లో ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి కూతురి వివాహానికి హాజరైనా అనంతరం ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ !! జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంట ల వరకు హైదరాబాదు నగరంలోని తార్నాక, మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సదస్సు రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే సదస్సు కు ముఖ్య అతిథులు గా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్లా శ్రీధర్ బాబు, వివేక్ వెంకట స్వామి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట విజయ రమణా రావు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లను ఆహ్వానించడం జరుగుతుంది కావున పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఈ సమావేశం లో ఉద్యమ కారులను గుర్తించే కమిటీ నీ ప్రకటించే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమం లో ఆర్ఎంపి పి.ఎం.పి ల సంఘము జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ జర్నలిస్ట్ ల ఫోరమ్ కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, ఆగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు పూలే

రామగిరి ప్రభాతవార్త




అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆర్ జి త్రి జియం సుంకర మధుసూదన్, ఏఎల్ పి జి ఎం. కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతిని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శనివారం జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. సెంటినరీ కాలనీ లోని మార్కెట్ కూడలి వద్ద గల మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తదుపరి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని, వారు సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆ రోజుల్లోనే బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, వారి బాటలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలోఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులుయం. రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఐలయ్య, బెల్లం శ్రీనివాస్, ఒబిసి ఉద్యోగుల సంఘం నాయకులు నాగెల్లి సాంబయ్య, ఇసంపెల్లి రమేష్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాల అధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, రవి చరణ్, సునీల్ ప్రసాద్, తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సును విజయవంతం చేయండి

రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య.



**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామం లోని ప్రసన్న గార్డెన్ లో ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి కూతురి వివాహానికి హాజరైనా అనంతరం ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంట ల వరకు హైదరాబాదు నగరంలోని తార్నాక, మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సదస్సు రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే సదస్సు కు ముఖ్య అతిథులు గా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్లా శ్రీధర్ బాబు, వివేక్ వెంకట స్వామి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట విజయ రమణా రావు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లను ఆహ్వానించడం జరుగుతుంది కావున పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఈ సమావేశం లో ఉద్యమ కారులను గుర్తించే కమిటీ నీ ప్రకటించే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమం లో ఆర్ఎంపి !! పి.ఎం.పి ల సంఘము జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ జర్నలిస్ట్ ల ఫోరమ్ కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్కలా నర్సింహా రెడ్డి, వెయ్యిగండ్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ యాదవ్, కొత్తిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు దొండపాటి శ్రీనివాస్ రెడ్డి, ఆగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని అన్నారు.శనివారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగానిర్వహించారు.జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ భారతదేశ తొలి సంఘ సంస్కర్త సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే అన్నారు.సమాజంలోని అసమానతలు,కుల వివక్షత,సమసమాజ స్థాపన కొరకు పోరాడి అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర మహాత్మ జ్యోతిబాపూలే ది అని అన్నారు..విద్య ద్వారానే అనగారిన వర్గాల అభివృద్ధి, చైతన్యం, ఆత్మగౌరవం పెరుగుతుందని బలంగా నమ్మి అనేకమైన పాఠశాలలు స్థాపించి విద్యా



బోధన చేసిన మానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,బైరి నేని రాము,గుగ్గిల శ్రీకాంత్,మునిగల రాజు,పొన్నాల పరశురాములు,పెద్దూరు తిరుపతి,సత్యనారాయణ రెడ్డి,చెన్నమనేని ప్రశాంత్,ఎడ్ల తిరుపతి, పయ్యావుల శ్రీనివాస్,గంగా హనుమాన్లు,బాలసాని పరుశరాములు,పయ్యావుల శ్రీనివాస్,యోగి,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొత్త జ్యోతి,అలువాల సరళ లు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కానుకను అందజేశారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేదల కల సకారం అవుతుందన్నారు.ప్రజా పాలన ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం



గౌడ్,సర్పంచులు కొమ్మేట పరశురాములు,సాగర్,ఉపసర్పంచ్ కొత్త సంతోష్,నాయకులు బైరినేని రాము,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగేల రాజు,కొత్త రవీందర్,చేన్నమనేని ప్రశాంత్,బోల్ల శ్రీశైలం,కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జ్యోతిబాపులే జయంతి వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త



:బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి బాపూజీమహాత్మ జ్యోతిబాపులే జయంతి వేడుకలను ముస్తా బాద్ మండల కేంద్రములో అన్ని కుల సంఘాల ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీ ల ఆధ్వర్యములో శనివారం ఘనంగా నిర్వహించారు.అనంతరంపులే విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమములో బీసీ,ఎస్సీ ఎస్టీ,కులసంఘాల నాయకులు,రాజకీయ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టకు ఆహ్వానం.

..ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11,ప్రభాత వార్త

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివారులో గల రాచర్ల లక్ష్మి ృ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టకు రావాలని కే టి ఆర్ కు సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మోడసు దేవేందరరెడ్డి, బొమ్మనివేణి సత్తయ్య, ల్యాగాల సతీష్, మొడుసు రాజిరెడ్డి, నీరటి రాజు,శివ లు ఆహ్వానించారు.ఈ నెల తేదీ 18 నుండి 20 వరకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయాని తెలిపారు

## రెండో రోజు కొనసాగిన కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండో రోజు శనివారం నిర్వహించారు. ఉదయం సిరిసిల్ల ఈగల్స్ సిరిసిల్ల నైట్ రైడర్స్ జట్ల మధ్యలో మొదటి మ్యాచ్ ను వార్డు కౌన్సిలర్ గెంట్యాల శ్యామల ప్రారంభించారు . సాయంత్రం నిర్వహించిన పోటీలో సిరిసిల్ల డాల్ఫిన్స్ వర్సెస్ సిరిసిల్ల లయన్స్ మ్యాచ్ లో సిరిసిల్ల డాల్ఫిన్స్ టీమ్ 51 పరుగుల తేడాతో భారీ విజయం సాధించిందిమన్సూర్ 72 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లిలో కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు



..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్నేహపూరిత వాతావరణం లో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం రోజున మొదటి రోజు మూడు మ్యాచ్ లు పూర్తవడం జరిగింది. తొలి మ్యాచ్ బస్సాపూర్ వర్సెస్ నేరళ్ల జరగగా బస్వాపూర్ జట్టు గెలుపొందింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా సాయి నిలిచారు. రెండో మ్యాచ్లో కస్బే కట్కూరు విజయం సాధించింది.మూడో మ్యాచ్ చిన్న లింగాపూర్ వర్సెస్ అంకిరెడ్డి పల్లెకు జరగా అంకిరెడ్డిపల్లె జట్టు విజయం సాధించింది.రాంచరణ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గజభీంకార్ రాజన్న, బండి దేవదాస్,వలకొండ వేణుగోపాలరావు, పడిగల రాజు, రమణారెడ్డి ఏసిరెడ్డి రామిరెడ్డి, నవీన్ రావు, మోతే మహేష్, దొంతినేని చందర్ రావు, లక్ష్మారెడ్డి, గుగ్గిళ్ళ అంజయ్య, సిలివేరి నరసయ్య, ఆవునూరి వెంకటరాములు,సర్పంచులు బాలసాని పరుశరాములు,గుండు ప్రేమ్ కుమార్,చిరంజీవి, అనిల్ కుమార్, నవీన్ రెడ్డి, కందుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుడు జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహనీయుడు జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం అని పెద్దపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, వివక్ష లేని సమాజం కోసం ఆయన అహర్నిశలు శ్రమించారని తెలిపారు. దేశాభివృద్ధిలో పూలే చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు కోళ్ల కిషన్ రావు, పెర్క శ్రీనివాస్, కోరపు పెరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన 7 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు శనివారం ప్రవేశపెట్టినట్లు వివరించారు. కోర్టు విచారణ అనంతరం 6 గురికి 12000 రూపాయల జరిమానా విధించగా, రెండోసారి పట్టుబడ్డ వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష పడిందని తెలిపారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు పంపినట్లు పేర్కొన్నారు. వాహనదారులు మద్యం సేవించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, నిబంధనలు పాటిస్తూ ప్రయాణించాలని కోరారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలను వెంట ఉంచుకోవడం తప్పనిసరి అని గుర్తుచేశారు. అతివేగం, తప్పుడు మార్గాల్లో ప్రయాణించడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు

## ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొని శుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. అధికారులు, సిబ్బంది స్వయంగా శ్రమదానం చేస్తూ స్టేషన్ లోపల, వెలుపల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారని చెప్పారు. స్టేషన్ ఆవరణలో అస్తవ్యస్తంగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రపరిచామన్నారు. స్టేషన్‌లోని రికార్డులను క్రమపద్ధతిలో సర్దుతూ దుమ్ము, ధూళి లేకుండా చేశామన్నారు. విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది సామాజిక బాధ్యతగా భావించి ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రజలు పరిశుభ్రమైన వాతావరణాన్ని చూసి మానసిక ప్రశాంతత పొందేలా ఉండాలని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం పని ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ప్రజల్లో పోలీసుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, మనోహర్, అనూష, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శనివారం హన్మకొండ కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు ను టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఆన్లైన్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు గట్ల రాజేష్ తో పాటు మరో 11 మంది పందెం రాయుళ్ల ను అరెస్ట్ చేశారు. క్రిక్666.లైవ్ ( క్రిక్ 666. లైవ్ ) వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో భారీగా ఐపీఎల్ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.1,06,000 నగదు, 12 స్మార్ట్ ఫోన్లను టాస్క్ ఫోర్స్ బృందం స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అరెస్ట్ అయిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును కేయూసీ పోలీసులకు అప్పగించారు. వరంగల్, హన్మకొండ, జనగామ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ ఉద్యోగులు, కూలీలే లక్ష్యంగా క్రికెట్ బెట్టింగ్ దందా సాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్ హెచ్చరించారు.

